Regd No. N. 45 / M 3913

వెల ఒక అణా

102910

ఋమేనియా హంగరీల ఒడంబడిక

గోలకొండపత్రిక

ఇండోచైనాకు చైనాసేనలు

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమ సం॥ శ్రావణ బ॥౧౫ (౨౬-౧౧-౧౩౪౯ ఫ.) సోమవారము సంచిక ౩౫

ఫ్రెంచి కాలనీలతిరుగుబాటు

క్రొత్తగవర్నరుల ఏర్పాటు

౮౦ మంది విదేశరాయబారులకు ఉద్వాసన

ఈఅగస్టు-౨౬వ తేదినుండి ౩౦వ తేదివరకువచ్చి నవార్తలలో ఒకవిశేషమేమనగా, అగస్టు-౨౬వ తేదినాడు ఆఫ్రికాలో ఫ్రెంచివారికి చెందిన చాడ్ అనుకాలనీ బ్రిటిషువారి ప్రక్కన యుద్ధము సాగించుచుండగలదని దాని గవర్నరు ప్రకటించెను. అగస్టు-౨౭వతేదిరాత్రి డీగాల్ గారు కెమరూన్సు, కాంగో అనే ఫ్రెంచికాలనీలుకూడ ఇప్పుడుఫ్రాన్సులోనున్న పెటెయినుగారి ప్రభుత్వమునకు ఎదురుతిరిగి డీగాల్ గారిక్రింద బ్రిటిషువారిప్రక్కన యుద్ధముసాగించుటకు నిశ్చయించినట్లు ప్రకటించిరి. డీగాల్ గారు ఆఫ్రికాలో భూమధ్య రేఖ సమీపప్రాంతంలో ఫ్రెంచికాలనీలకు కల్నల్ డిలార్మినాట్ గారిని గవర్నరుగానియోగించినారు. ఫ్రెంచిఇండోచైనా గవర్నరుజనరల్ అగు జనరల్ కాట్రూ గారుకూడ డీగాల్ గారితో చేరినారు.

ఫ్రాన్సులో పెటెయిను ప్రభుత్వమువారు కామెరూన్సు, ఉత్తరకాలిడోనియా, చాడుల గవర్నరులనుతొలగించి క్రొత్త గవర్నరులను ఏర్పాటుచేయుచు అగస్టు-౨౭వతేది అజ్ఞ గావించినారు.

ఫ్రెంచిప్రభుత్వపు విదేశాలరాయబారుల శాఖయందున్న అధికారులలో ౮౦మందినివిరమింపజేయుటకు ఫ్రెంచిప్రభుత్వమువారు అజ్ఞ గావించనున్నారు

అమెరికా వ్యవహారాలు

అమెరికావారును కెనడావారును కలిసి సంయుక్త దేశరక్షణసంఘము నొకదానిని ఏర్పరచియున్నారుగదా. ఆసంఘము అటావాలో అగస్టు-౨౬వతేది సమావేశమై ప్రాథమికవిషయముల నాలోచించెను.

ఇంకొకవిశేషమేమనగా, అగస్టు ౨౬వతేదినాడు అమెరికాసెనేటువారు ౯లక్షల మందికి నిర్బంధసైనిక శిక్షణము నేర్పాటు చేయవలెనని శాసించుబిల్లును ఆమోదించినారు. ౨౧ఏండ్లు మొదలు ౩౧ఏండ్లవరకువయస్సుగలవారలకు నిర్బంధ శిక్షణమీయబడును. దేశరక్షణకు అవసరమైనప్పుడు సరకులఉత్పత్తి సంస్థలను ప్రభుత్వమువారు వశపరచుకొనుటకు అధికారమిచ్చు ఒక సవరణను సెనేటువారు చేర్చినారు.

బ్రిటను-ఇటలీయుద్ధము

బ్రిటనుఇటలీలయుద్ధములో విశేషములేవు ఇటలీవారు అగస్టు ౨౩వతేదీనాటికి కాపుజోకోటను పట్టుకొనిరి. ఇటలీవిమానాలు అగస్టు ౨౬వ తేది అలగ్జాండ్రియామీదను ౨౭వ తేది అలెగ్జాండ్రియాపోర్టు సైడ్ రేవులమీదను హైఫామీదను. ౨౭ వతేది మాల్టామీదను బాంబులవేసెను-బ్రిటిషువిమానాలు అగస్టు-౨౬వతేది ఇటాలియా సోమాలిలాండులో మొగాడిస్కియో పైనను, అబిసీనియాలోని డెస్సీపైనను డిర్దాహార్బరుమీదను, సముద్రంలో మోలాకా దీవిపైనను బాంబులువేసెను

బ్రిటిషునౌకలు అగస్టు ౨౩వ, ౨౪వ తేదుల లో బార్డియాఅనబడు ఇటలీవారి హార్బరును, బాంబావద్ద ఇటలీవారి నౌకావిమానస్థానాలను బాంబులకగురిచేసిరి అగస్టు ౨౬వ తేది సూడానులో బ్రిటిషుపహారాసేనలు అవార్డెబ్ వద్ద ఇటలీపహారాసేనలను డీకొనెను

ఉస్మానియా విద్యాపీఠము

హైదరాబాదు(దక్కన్) మెహరు ౨౪ వైద్యకళాశాలలో (ఆదిక మెట్టులో) ప్రొఫెసర్ల లెక్చర్లు ప్రభుత్వమువారి అజ్ఞచేత తాత్కాలికంగా ఆపివేయబడినవని తెలియవచ్చుచున్నది.

సహకార గృహనిర్మాణము

హైదరాబాదు(దక్కన్) మెహరు ౨౪

హైదరాబాదునగరములో సహకార సంఘమువారు ప్రభుత్వోద్యోగులకు గాను సహకారపు అప్పుపద్ధతిపై గుంపుయిండ్లు కట్టించినారు ౫౦ రూ నుండి ౨౭౫ రూ. వరకు నెలజీతముపొందువారికి నెలజీతమంత ౨౦అంతల అప్పుయిచ్చినారు ఆ అప్పుతో ఉద్యోగులు ఇండ్లుకట్టుకొందురు అప్పునకుగాను వడ్డీ నూటికి సంవత్సరానికి ౪ రూ. దానిని ౧౫ఏండ్లలో తన నెలజీతమునుండి పట్టించియిచ్చుచుండవలెను. ఈవిధంగా మల్లెపల్లిలో ౩౧ఇండ్లు కట్టబడినవి. ఇంకా ౫౦ఇండ్లు కట్టించేఏర్పాటు చేయబడుచున్నది ఈఇండ్ల మధ్యభాగము మైదానములో ౭౦౦౦ రూపాయీలు వ్యయముచేసి ఒకచిన్న హాలును బంగ్లాను ప్రభుత్వమువారు అందరికిని క్లబుగా పనియిచ్చుటకై కట్టించినారు.

ప్రకటన

చీకోటిరామయ్యఅను నేను ఇందుమూలమున అందరికినీ తెలియజేయుట ఏమనగా తాలూకా కామారెడ్డిలోచేరిన బిక్కనూరు గ్రామములో మా ల్లిసెంద్రిగారగు రాయకంటి రాజన్న గారు చనిపోయి సుమారు ౪సంవత్సరాలైనది మా తాతగారు తాము జీవించియుండిన కాలములోనే నన్నులమయింటికి దత్తుగాస్వీకరించిరి. నన్ను దత్తుతీసుకొన్నతర్వాత నాలుగేండ్లకాలంక గకు నేను వారిపోషణలోనే యుంటిని. తండ్రిగారు చనిపోయినప్పుడు వారికి క్రియాకర్మలు శాస్త్రరీత్యా నే నేచేస్తిని ఈఆస్తికి నేను నేనుతప్ప ఇతరులెవ్వరును వారసులుకానేరరు. ఈఆస్తిని అన్యాక్రాంతము చేయుటకుగాని అమ్ముటకుగాని ఎవ్వరికిన్ని హక్కులేదు. అప్రకారం ఎవ్వరైనా అమ్మితే లేక ఏవిధంగానైనా అన్యాక్రాంతంచేస్తే అది చెల్లనేరదు. తీసుకొన్నవారునష్టపడగలరు. అట్టిపొరపాటుగాని మోసముగాని నష్టముకాని యెవ్వరికిన్ని కలుగకుండా ఉండేనిమిత్తమై ఇందుమూలమున అందరికినీ తెలుపుకోవడమైనది

ఇట్లు
చీకోటి రామయ్య

జర్మనీ ప్రధాననగరంపై బ్రిటనుదాడులు

బ్రిటన్పై జర్మనువిమానాల విపరీతనష్టములు

ఆగస్టు ౨౬

అగస్టు ౨౬ వతేదిరాత్రి ఇంగ్లాండులో ఒక నైరుతిపట్నంమీద జరిగిన విమానదాడిలో కొందరు చనిపోయిరి. కనీసం ౫౦ బరువైన ప్రేలుడుబాంబులు మంటబాంబులువేయబడినవి

౬౦ విమానాలు కెరటాలుగావచ్చి దాడిచేసినవి. కానివిమాన నాశక శతఘ్నులు వాటినిదగ్గరికి రానీయలేదు. పట్నపరిసరాలలోని గ్రామాలపై వందలకొలది చిచ్చుబాంబులు వేయబడినవి. కాని అవిత్వరలో ఆర్పివేయబడినవి.

ఈశాన్యతీర ప్రాంతాలలో ముఖ్యంగాగ్రామాలలో సుమారు ౨౦౦ చిచ్చుబాంబులు వేయబడినవి. ఒకమిడ్లాండుపట్టణము పైదాడిలో ప్రేలుడుబాంబులు, మంటలబాంబులు ఆస్తికి చాలనష్టము కలిగించినవి. ఒకఆగ్నేయప్రాంత నివాసగృహాలలో బాంబులుపడినవి.

ఆగస్టు ౨౭

అగస్టు ౨౭ వ తేది శత్రువిమానసంచలనము చాలతక్కువగా జరిగెను. కొద్దివిమానదళాలు ఇంగ్లీషుఛానల్ తీరముమీదికివచ్చెను. వీటిలో కొద్దిపాటివిమానాలు దేశములోనికి చొచ్చుకొనివచ్చెను వాటిలో మూడింటిని బ్రిటిషు విమానాలు పడగొట్టెను సాయంత్రము ౫౫ టలసరికి వైటుదీవితీరములో మాత్రము బాంబులుపడినవి. ఆస్తికిగాని, ప్రాణాలకుగాని నష్టము లేదు.

జర్మనువిమానాలు నేటి అపరాహ్ణము ఇంగ్లాండుఆగ్నేయ, నైరుతిభాగాలమీదికి పోయెను. బాంబులు మిడ్లాండులో ఒకపార్కు, ఒక అటవీప్రాంతం కొన్నిఫాక్టరీల పరిసరాలమీద పడినవి

అగస్టు ౨౭వతేది గ్రేటుబ్రిటను లోని అనేక జిల్లాలలో అక్కడక్కడ విమానాలదాడులుజరిగినవి. లండను ప్రాంతములోకూడా దాడిజరిగినది. ఆగ్నేయ ఇంగ్లాండులోని రెండుపట్టణాలలో కొన్నిప్రమాదాలు సంభవించినవి, కొందరు మరణించిరి, లండనుప్రాంతములో స్వల్పము

ఆగ్నేయ ఇంగ్లండులో కొన్ని శత్రువిమానాలు ప్రయాణీకుల రైలుపై మరఫిరంగులనుప్రయోగించినవి

బ్రిటిషు విమానాలువచ్చివాటినితరిమివేసినవి. ఆగ్నేయ ఇంగ్లండుపైనను, మిడ్లండుపైనను రాత్రిపూట అతిదీర్ఘకాలము దాడిజరిగెను.

దాదాపు ఒకవందకుపైగా మంటలబాంబులు మిడ్లండులోపడినవి.

అగస్టు ౨౮వతేది రాత్రి అక్కడక్కడ విడివిడిగా జర్మనువిమానాలముట్టడి జరిగెను

ఆగస్టు ౨౯

అనేక యుద్ధవిమానాలతో ౧౫ జర్మన్ బాంబర్ విమానాలు ఇంగ్లండు ఆగ్నేయతీరముపైకి అగస్టు ౨౯వతేది ఉదయం వచ్చినవి. వీటిని బ్రిటిషు శతఘ్నులు ఎదుర్కొనెను ఈశాన్య స్కాట్లండులో బాంబులుపడెను.

తర్వాత ఇద్దరువైమానికులు పారషూటులో నుంచి బయటికివచ్చిరి. ఒకడు సముద్రంవైపుపోగా రెండవవాడు దేశములోకివచ్చెను. ఆగ్నేయదిశలో ఒక పల్లెటూరిభవనములో అగ్నినిరోధవారిపై దాడిజరిగెను.

విచిత్రకాంతి

విచిత్రమైన ఎర్రని ఏదో శత్రువిమానాలు తీరందాటి వచ్చినప్పుడు ఆకాశంపైన ఒక తెల్లనికాంతి కనబడెను. ఈరంగు కనుపడుటకు క్రొత్తవిషయమే అనుకొన్నారు.

బ్రిటిషు విమానాలు ఈవిమానాలను అడ్డగించుటకు పైకి ఎగిరినవి, తీవ్రమైన సంఘర్షణ జరిగినతర్వాత శత్రువిమానాలు వెళ్ళిపోయినవి

అగస్టు ౨౯వతేది ఉదయము ఇంగ్లాండు తూర్పుతీరానికివచ్చి ముట్టడించినవి. కాని, బ్రిటిషువిమానాలువచ్చివీరితోపోరాడి తరుమగొట్టెను.

జర్మనువిమానాల గుంపుఒకటి కెంటు దక్షిణతీరముమీదకు వచ్చిన తర్వాత మరొక పెద్దజర్మనువిమానాలగుంపు కెంటు ఉత్తరతీరందాటి లోపలికివచ్చెను ఈ విమానాలనన్నిటితో, బ్రిటిషు విమానాలు పోరాడెను. ఈపోరాటము కెంటునుండి థేమ్సునదీ సముద్రసంగమమువరకు అరగంటసేపు జరిగెను శత్రువిమానాలన్నియు తరిమివేయబడెను.

౨౪ జర్మనువిమానాలు, నేటిమధ్యాహ్నం ఆగ్నేయతీరంలోని ఒకనగరంపై ముట్టడిజరిపి చాలాబాంబులువేసినవి తొమ్మిదిరసగృహాములకు చాలాకాణాలకు ఇండ్లకు నష్టముకలిగినది.

ఇంగ్లాండు ఆగ్నేయతీరములోని మరొకనగరములో, ప్రజలు నివసించేప్రాంతానికి ఈ మధ్యాహ్నపుదాడివలన గణనీయమయిన నష్టముకలిగినది

చాల బంగళాలు ధ్వంసమైనవి. నీటిగొట్టాలకుకూడా కొంతనష్టముకలిగింది.

ఇదే మధ్యాహ్నము ఇంగ్లాండు ఆగ్నేయతీరముమీదకూడా ముట్టడిజరిగెను. అందుపై బ్రిటిషు విమానాలకును జర్మనువిమానాలకును అతితీవ్రమైన పోరాటముజరిగెను.

లండను పైగూడ నేడుజర్మనువిమానదాడిజరిగెను,

ఆగస్టు ౨౯

లండను బారేజి బెలూనులపై, శత్రువిమానాలు దెబ్బకొట్టి పారిపోయే ముట్టడులను చాలాజరిపినవి నేడుమిడ్లాండ్సులోని ఒకనగరంపై ౧౨ బాంబులువేయబడినవి. చాల ఇండ్లుధ్వంసమైనవి

సుమారు ౨౦౦ జర్మను విమానాలు నేడురెండువనుసలలోవచ్చి ఇంగ్లాండు ఆగ్నేయతీరంపై ముట్టడిజరిపినవి. బాంబులను పడవేసేలోపలనే బ్రిటిషువిమానాలు వీటిని ఎదుర్కొన్నవి.

ఆగస్టు ౩౦

ఈరోజు ఉదయ, మధ్యాహ్న, సాయంత్రాలలో జర్మనువిమానాలు ఇంగ్లాండు ఈశాన్యవాయవ్య, నైఋతిభాగాలపై దాడిచేసెను. అనేకములైన చిచ్చుబాంబులు వేయబడుటవల్ల ఆస్తికి చాలనష్టముకలిగెను, చాలమందికి గాయాలయ్యెను లండనులోకూడ చాలనష్టంకలిగెను, ఇంతలో బ్రిటిషువిమానాలువచ్చి వాటినితరిమివేసెను.

ఈ నాలుగురోజులలో విమానాల నష్టాలిట్లు క్రిందివిధముగానున్నవి —

తేది.	జర్మనీ	బ్రిటను
ఆగస్టు ౨౬	౩	...
„ ౨౮	౨౮	౧౭
„ ౨౯	౧౧	౩
„ ౩౦	౬౭	౧౯

జర్మనీ, ఇటలీలపై బ్రిటిషు విమానదాడులు

అగస్టు ౨౬వతేది రాత్రి బ్రిటిషు విమానాలు జర్మనీ ఇటలీలపైనగల సైనికప్రాముఖ్యప్రదేశాలపై బాంబులువేసినవి, ఇటలీ ఉత్తరభాగంలో ౬ టన్నుల బాంబులుపడెను. ౨౭ జర్మనువిమానాశ్రయాలు బాంబులతో భగ్నమయ్యెను. జర్మనులాక్రమించిన రాజ్యాలపైకూడ ఇట్టిదాడి జరిగెను.

అగస్టు ౨౮వతేది రాత్రి, ౨౯వతేది ఉదయము బ్రిటిషువిమానాలు జట్లుగా జర్మను ప్రధాననగరము బెర్లినుపైనగల ప్రాముఖ్యముగల ప్రదేశాలపై బాంబులువేసెను. ౧౭వతేదినాటి దెబ్బచే ౧౦ మందిచచ్చిరి, ౨౮ మందిగాయపడిరి. అనేక గోట్లమంటలరేచెను ౨౯వతేది ఉదయము సామానులుండుచోటుపై బాంబులువేయబడెను.

గోండులు-వారి ఆచారములు

భీమ బలాఢ్యులగు పురుషులు—

ఝాన్సీ లక్ష్మీబాయినిబోలు స్త్రీలు

గోండు తెప్పుడేపనికైనను బంధువులమార్గమై నను వెళ్లుటకుముందు కల్లుబట్టిజూతురు. ఒకవేళ అది జయమును సూచించినదైనచో ఏలాంటి ఇక్కట్టులు సంభవించినను, యిబ్బందులు కలిగినను, చుపుమాడుచు ముందంజవేయుటగలదు. తక్షణమే జయముకూడ సిద్ధించునట. ఆదేవల్ల అశుభమును సూచించినదైనచో ఎంతఘనకార్యమునకైనను, యెంత తొందరకార్యమైననుసరే చేయనిచ్చగించరు. పోచమ్మ, యెల్లమ్మ, మల్లన్న భీమన్న మున్నగు దేవతలవద్దఒక్కొక్కపూజారి వాసుంటుంగలదు. అతనికి శివమువచ్చును. కొన్ని జొన్నలు చేతులోపట్టి త్రిశూలమునుధరించినంతనే శివమువచ్చి కార్యము నిస్సంశయముగా నిరాటంకముగా నెరవేరగలదా లేదాయనిచెప్పును. అంతేగాక అక్కపురుషుడైనను తలలోనిపేనునైనను సజీవమైనదానిని బూడిదలోనుంచి అబూడిదను నలుదిక్కుల వృడకతో నాలుగుగీతలు గీయబడును. రెండు అశుభము. రెండు శుభము చూపునట్టివి. శుభమును చూపునట్టి గీతపైనుండి అపురుగు వెళ్లిన కార్యమునెరవేర్చుటకై నడుముకట్టుకొందురు

దేవతలు

వీరు దేవతలకు నారికేళములను, చంద్రమునుఅర్పింతురు. మంటిగుర్రము త్రిశూలము లుండును. సాయంత్రసమయమందు స్త్రీపురుషులును ఏకమై భజనలుగావించుచుందురు వెన్నెల రోజులను వీరు పండుగవలె భావించుచుందురు. దసర దీపావళి పండుగల దినూడా దసరమొదలుకొని దీపావళివరకు స్త్రీపురుషులు కలిసియో లేక వేర్వేరుగనో కోలాటములను సలుపుచుందురు.

జవసత్వములు

వీరు గొప్పబలాఢ్యులే గాక వీరునడచునప్పుడు భీముడును, ఆంజనేయులును వచ్చుచున్నట్లు భావము కలుగను. స్త్రీలునడచునప్పుడు ఝాన్సీ లక్ష్మీబాయి మరియు కొల్హాపూరు రాజ్యస్థాపకురాలైనట్టి దేవి తారాబాయి రణరంగమునకు దిగుచున్నట్టి దృశ్యములు కానవచ్చినట్లు గోచరించును.

పనులు

దినమంతయు చేలలో పనియుండుటచే సాయంత్రసమయములందు కి ఏడుమొక ఘుంటవరకైనను ఒకచో నగరా పటేలు గారిగృహమున సమావేశమై మాటలాడుచుందురు నలుదిక్కుల చల్లగాలి వీచుచుండ కధలుచెప్పుచు పరుండుకొందురు. వీరిలో కలహములు శూన్యము. ఈగోండాలను ఆశ్రయించుకొనియుండువారలు పర్ధానులు ను డోలీజాతులవారును (వీరు గోండురాజులకథను కావ్యరూపకముగా ప్రత్యేకముగా కోలాటముతోసంబంధించిన పాటను ఆడుకొని బ్రతుకుచుందురు)

సంఘసేవ

గోండులలో సెవడేరి (గుడ్డి, మూగ, గూని, లొంటి మొ ||) యిగిఆయి యుండి, తల్లిదండ్రులను బంధువులను లేనివారెవరో కులస్థులు దగ్గర రక్షతీసికొనుకొందురు పుత్రహీనులు ఇతరులను పెంచుకొనుటకు బదులు కన్యలం డినచో అల్లుండ్లను ఇల్లిటముంచుకొనుటవాడుక.

ఆచారాలు

స్త్రీలు కాళ్లకుకడియాలు, చేతులకుగాజులు, ముక్కునకు ముక్కుపోగు, ముఖమునకు పసుపు నొసటబొట్టు మున్నగునవిధరింతురు కానిమంగళ సూత్రమునకుబదులు (పోతి) యనబడుపుస్తెకట్టు మాత్రము వాడుకలో నుండును. తగురము కడియములు, పగడాలపేర్లు వెండికంటె పాంజీలు, మున్నగునవి స్త్రీల ఆభరణములు, హస్తములమీద పులిచారలవలె చుక్కబొట్లు పొడిపించుకొందురు

ధనికులకుతప్ప సామాన్యగోండులవివాహము లు బాల్యావస్థలో జరుగవు. కన్యకకు ౧౫ సంవత్సరములును, పురుషునకు ౨౦ లేక ౩౦ సంవత్సరములును. వివాహమాడ టకు వచ్చు. పురుషులేగాక బహుశా యువతీమణులే పురుషుల హస్తములబట్టి వివాహముల నాడుటగలదు. ఒకవేళ గృహకల్లోలములు చెలరేగి పరస్పరానురాగము లడుగంటినచో విడుదలహక్కుకూడ కలదు. విడుదల అయినట్లు గడ్డిలతో యేకొనొకచెట్టు పై జ్ఞాపకార్థముగా కాటుపెట్టి విడుదలభోజనము చేయుదురు, కల్లుత్రాగించినచో యెంతవండినేరస్థుడైనను బహిష్కరించబడడు.

సాహులకు గోత్రములుండినట్లు యీగోండులకు కూడ యుండునుకాని వాటిని యేల్పులనియందురు. నాలుగు యేల్పులవారు ౫, ౬, ౭ మున్నగు యేల్పులవారును గలరు. యేడువరకే యీయేల్పులహద్దు, యేడువేల్పులుగలవారు పెద్ద

వీరికి ప్రజలపైనగల ప్రేమానురాగములు మెండు కావుననేగదా ప్రజలుతమ ప్రాణముకన్న యెక్కువగ మాచుచుండుటకలదు) ఈగోండులలో కఠిన బ్రహ్మచర్యవ్రతము లగ్నంఅయ్యేపర్యంతముండును గాంజా, సారా, చుట్టతప్ప మరేయితర దుర్వ్యసనములు వారిని బాధించుటలేదు. ప్రసూతియొక్క మైలదోషము ౧౦రాత్రుల మట్టుకేయుండి పదియవనాడు శిశువునకు నామమొసగుదురు. పేదవాడైనను అవివాహితుడై యుండడు గొప్పయోధులు కూడా వీరిని భేదరించి నిలువజాలరు.

వీరివద్ద దేవరయుండును. పూర్వము అప్పుడప్పుడు యిదే వారలపేర మానవులనుకూడా స్వవహారమిచ్చుచుండెడివారు. కాని యిప్పుడుకూడ యుండవచ్చునోలేదో తెలియదు వధూవరులు ఒకేవేల్పునకు సంబంధించినవారైనచో లగ్నము పనికిరాదు. విడుదలతదుపరిపాటుకు వారి వారి యిష్టానుసారము హక్కుగలదు. కాని గొప్పరాలికితప్ప యితర స్త్రీలకట్టి హక్కు లేదు పురుషులవలె స్త్రీలుకూడా స్వతంత్రులై అన్నికార్యములందును చేయూతనొసగుటకలదు లావాదసుగా చచ్చినట్టిగోండుల సంతతిఅంటియు పారాంబుల, మరియు డోలీల పాలవును. కాని యితరులకట్టిహక్కులేదు.

గవ వాదికార్యములందు బ్రాహ్మణులావశ్యకము పడదు. వీరిలోనే రాజగోండుయగుడువాడు విధులన్నిటిని సక్రమముగా నెరవేర్చుటగలదు మాదిగోండులవివాహము గావింపబడి అంగు స్త్రీలును పురుషులును కోలాటములను, దండారిలను మరియు వేషములనువేసి ఒహుఆనందమును కలుగజేయుచుందురు లగ్నసందర్భమున మాత్రము స్త్రీలు అనగా వధువులు ఆడబొట్టును న్న సాపెడన్నపై గులాలు పూసుకొందురు. కాని విచిత్రమేమిటంటే పెంటపైన వీరలను నిలబెట్టి తలుబ్రాలుబోయుదురు.

వైద్యాచారములు

ఆయుర్వేదములందు ఆయుర్వేదౌషధముల మూలికలుతప్ప యితరఔషధములనువాడరు. మరియు వీరిలో బహుశా ఔషధములను మరియు వాటిక్రమము బాగుగాపెరిగియేయుండును. బాణామతి సేతాలము మున్నగు మంత్రవిద్యలలో పురుషులేగాక స్త్రీలుకూడ గొప్పనిపుణులు, అంతేగాక వీరికి కొన్ని చెట్లక్రియలుకూడా తెలియును, కొందరకు పసరును పెద్దపెద్ద రాళ్ళపైన పోసి పోట్లాడించుటయును పగతుని చంపుటకై ఒకచెట్టును (ఆదివారికితప్ప యితరులకు గుప్తతత్వం) వడిబెట్టుదురు అదియెండినట్లు మానవుడుఎండి మృతించుటగలదు, కావున వీరికందరును భయపడుదురు. కాని వారు అన్యాయముగా నెవరినైనను యితరమతములకు సంబంధించినవారికైనను హింసించ నిచ్చగించరు. కంకతనములందు (బజినిక) యనునదియుండును. అది గొండు, మన్నె, కోయ మున్నగువారికితప్ప యితరులకు తెలియదు దానిరితినిచో, తల్వారు బందూకు, శతఘ్నము మున్నగుయేలాంటిశస్త్రములుకూడ జేయజాలవు

స్త్రీలు ఓనమండుడురోజులలో ఇల్లిరోజులనియమములేదు. అనుమానము యెన్నిరోజులవరకుంటే అన్నిరోజులు ఓరకుండవలసినదట. భూమిపై తడకవేసి అందు ప్రసూతియగుట వాడుక. ప్రాణముపోవునట్లు వచ్చినను క్రిందవేయక అంగలోనే యుంచుదురు. ఆరోజునటుకే రయిద్దుట కలదు పదియవరోజు అనంద ముతోను చప్పులతోను స్నానమునకు ఒక నిండుకుండలిఅపును తీసుకొనిపోయి కాస్తము పైవకొట్టి అంగులో వేకొల్పుదురు (ప్రగాఢ) మమునకొకపటేలుండును, మంచిస్వభావము గలవారైనచో మల్లపటేలకిని యతడేయుండును. లేనిచో నింకొకరిని ఉంచుహక్కుగలదు. చాందాలో వజీసాహెబుచున్న రాజుగారు ప్రతిసంవత్సరము గోండుపల్లెల పర్యటనముగావించు చు లోపములనుపోగొట్టుటకలదు. వారె పంచులనున్న ఒకపెద్దను యేర్పాటుచేయుచుండుటగలదు:

చాందా మరియు ఊట్నూరు రాజులు ౧౦ సంవత్సరములక్రితము పూజ్యమాన రామచందర్ రావు పైకాజీగారికి మహారాజాబిరుదము నొసగియుండిరి, ఇందుకు పైమహారాజాగారి గుణవిశేషములే కారణములు. వీరు మంచి బ్రాహ్మణోత్తములు. కొన్నిసంవత్సరములకు పూర్వము తహసిల్దారుగానుండిరిగాని కొలువు యిష్టముగా నుండనందులకు హైకోర్టు వకీలైనారు వీరు గొప్పవేదాంతులు, వీరిగృహమెప్పుడును అతిథులతో నిండియుండును, సత్యాగ్రహసందర్భమున ఎన్నియోజట్లు వీరిగృహమునచే భోజనములగావించి సత్యాగ్రహము గావించుచుండెటివారు. వీరు మంచిధర్మానురాగులేగాక గొప్పత్యాగపురుషులు.

హైదరాబాదు

ఖిహిళామహాసభ

హైదరాబాదు మెహరు ౨౮

పైసభయొక్క ౧౮ వ సమావేశము హైదరాబాదులో నవంబరునెలలో జరుగును. ౧౯ సెప్టెంబరులోగా అభిలాషకలవారందరును చిత్తుతీర్మానాల నంపగలరు. మైసూరు అఖిలభారత మహిళామహాసభ డిసెంబరు ౧౯ లోజరుగును. దానికి ప్రతినిధులుగా పోవు స్త్రీలు తమపేరులను ౧౫ అక్టోబరుగా పంపవలెను అని పి. ఎల్. గుప్తసతిగారును, హుసేను అలీఖానుసతిగారు మాకు తెలుపుచున్నారు.

హంపీ విరుపాక్షస్వామిగారు

జగద్గురు హంపీవిరుపాక్ష స్వాములవారు నిర్మలగ్రామములో చాతుర్మాస్య దీక్షవహించియున్నారు శ్రీ చంద్రశేఖరశాస్త్రిగారు శ్రీభగవద్గీతోపన్యాసం చేయుచున్నారు

శ్రావణబ॥ ౧౩ రోజు శ్రీవారిజయంతి, శ్రావణబ॥ ౧౪ మొదలు భాద్రపదశు॥ ౧వరకు శ్రీ గురువులవారి ఆరాధనజరుగగలదు

నిజామాబాదు

హిందూమహాసభ

హైదరాబాదు, మెహరు ౨౮

నిజామాబాదులో జిల్లా హిందూమహాసభ జరుగుటకై ఏర్పాటుజరుగుచున్నవి. సెప్టెంబరు తేదిలో ఈసభ జరుగును పి. కిషన్ రావుగారి అధ్యక్షతలో ఒఆహ్వానసంఘ మేర్పడినది.

బాల్యవివాహనిషేధము

హైదరాబాదు మెహరు ౨౮

పైశాసనమును గురించి ప్రచారము చేయుటకై మంథని నరసింగరావుగారు ఖమ్మంవెళ్ళినారని బుల్లెటిన్ పత్రిక వ్రాసినది

నారాయణపేట కలహము

సూబేదారుగారికి విజ్ఞప్తి

నారాయణపేట హిందువులు సుబేదారుగారికిని, మహబూబునగరం తాలూకాదారుగారికిని ఒకవిజ్ఞప్తిని రిజిస్టరుద్వారా పంపినారు. అందులో ఒక కలహమునుగురించి తెలుపబడినది. అగలకు, అకలహసమాచారమిట్లున్నది ఉగు

అగస్టు ౧౭ వ తేది సాయంకాలము కి ఘంటలకు పద్మశాలీలు ఎప్పటివలెనే పాలెళ్ళుత్సవమును అనంతశివాలయమునుండితీసుకుపోగా రెండువందల అడుగులపైన మసీదు ఉండగా ౧౫—౨౦ మంది మహమ్మదీయులు లాఠీ, పొడిచిపడిరి. ముగ్గురు నల్గురికి గాయాలయ్యెను. లకిని అక్కడవదలి హిందువులు పారిపోయిరి. పోలీసు ముంతజింగారు పాలకీని అమీయెదుట పెట్టిరి. పంచనామాచేసిరి

ఆర్మూరులో అతివర్షము వలన నష్టము

ఆర్మూరు

నిజామాబాదు జిల్లాలోచేరిన ఆర్మూరులో కుం అతివర్షమువలన ఒక కుంట తెగి ఊరు పనీరు ప్రవేశించెను గ్రామములోని గోడలు కుని డగొట్టుకొనుచు పారెను. ఒక కోమటిఇల్లు పక్షకూ కొంతము పూర్తిగా కొట్టుకపోయెను. న్నవి. ముఖపలన వరదలు పూర్తిగా ప్రవహించును. ఒక వేలూరునదిలో రెండుశవము గ అగపడిన కాని పోలీసుజవాను కొట్టుకొనిపోవుచుండెను పాయ సమయమునకు సహాయ లభించినందున ఏమియు కలుగలేదు.

హైద్రాబాదు

ఇనుము ఉక్కు పరిశ్రమల సంస్థ

హైదరాబాదు, మెహరు ౨౮

పై పరిశ్రమల కార్యాలయముయొక్క ప్రారంభోత్సవము గత గురువారమునాడు హైదరాబాదునగరములో జరుగును. ప్రధానమంత్రి నవాబు ఛత్తారీ జబ్బువలన స్వయముగా రాజాలనందున ప్రధానమంత్రి పంపినసందేశాన్ని సభలో చదివినారు, ఈ భత్యానికి అవసరమగువస్తువులను మొద, తర్వాత రాష్ట్రములో సిద్ధమైనవాటినికొనుటయు, మరియు ఇండియాలోకొనుటయు ప్రభుత్వ నక్కర నిశ్చయమైయున్నది. యుద్ధమువచ్చి ఈ రాష్ట్ర పైనియమం ఇంకొంతబలపడిపోయినది. ప్రభుత్వముచేయు పరిశ్రమలకు అవసరంకొద్ది సహాయ మొసగుదుము" అని ప్రధానమంత్రి తెలిపిరి. ఈ పరిశ్రమ తర్వాత నవాబు అఖీల్ జంగుబహద్దరుగారు తర్వాత పరిశ్రమాలయ ప్రధానద్వారమును తెరిచిరి తర విందుజరిగెను.

రాత్రిపాఠశాల

హైదరాబాదు మెహరు ౨౮

ఉస్మానియా విద్యాపీఠ అచార్యులైన సయ్యదు ఇబ్రహీంగారు సయ్యదలీగూడాలో ఒక రాత్రిపాఠశాలను స్థాపించినారు.

వైద్యులకును, రోగులకును

ఒక ముఖ్యసూచన

శ్రీ దయానంద ఆయుర్వేదిక

కాలేజి ఫార్మసీ [లాహోరు]

యందలి ఔషధములు నేను వాడి చూచినాను ఔషధములన్నియు శాస్త్రసిద్ధముగా తయారు చేయబడుచుండుటచే శాస్త్రోక్తములగు గుణములను సరిగా చూపించుచున్నవి. అనవారిష్టములు, చూర్ణములు, మాత్రలు, రసౌషధములు, లేహ్యములు, భస్మములు, విధిగుణదాయకము లగుటయేగాక ధరలు కూడా చాలా సరసముగానున్నవి. కేవల. ఆయుర్వేద ఉద్ధరణయు కళాశాల నిర్వహణమును, యదార్థగుణములను బయల్పరచి ఆయుర్వేద ప్రాశస్త్యమును ప్రచారమునకు తేవలయుననుతలంపుతో పనిచేయుచున్న ఈ "దయానంద" ఆయుర్వేద ఫార్మసీ ఔషధములను వైద్యులు వైద్యేతరులును ఉపయోగించి ఆయుర్వేద ప్రచారమునకు సహాయపడగలరనియు, సత్యమైన గుణమును పొందగలరనియు తెలియజేయుచున్నాను.

వేదాల తిరుమల

వేంకట రామానుజస్వామి

శతావధాని, ఆయుర్వేదాచార్య

హైదరాబాదు-దక్కన్

అమరచింత సంస్థానపు వారసత్వ అభియోగము

మహబూబునగరం, మెహరు ౧౮

మహబూబునగరము జిల్లా అవ్వల్ తాలూకు దారువారగు రాయ్ బర్కత్ రాయ్ గారిసముక్షమున అమరచింత సంస్థానపు వారసత్వపు అభియోగము విచారణకు తేబడెను హైద్రాబాదు యడ్వకేట్లు యిందులో పాల్గొనియుండిరి. ధర్మశాస్త్రిముల యుదాహరణము లనేకములు వీరు కనపరచిరి

ఇంతకుముందే అమరచింత రాణిగారికి దత్తస్వీకారమునకై మ.ఘ.వ. నిజాము ప్రభువుగారి నుండి యనుజ్ఞ దొరకియుండెను. అందువలనతన చెల్లెలకుమారుడగు సత్యనారాయణరెడ్డిని దత్తుగా గైకొనుటకు దరఖాస్తు పెట్టుకొనియుండిరి పిమ్మట దోమకొండ రాజాగారు యిందుకులాక్షేపణచేసిరి. అమరచింత సంస్థానమునకుదగ్గరగా యుండుకొల్లాపురు దేశముఖీగారిగు పార్వతీబాయి అనునామె తన కుమారుడు సంస్థానమునకు వారసుడగుచున్నాడనియు, దత్తు నా కుమారుని చేర కావలయుననియు విజ్ఞప్తి యిచ్చుకొన్నది ఈ పెంపక్షమున మీర్ అక్బర్ ఆలీఖాను బారిష్టరుగారు అడ్డువాళ్ళకై అనుజ్ఞకోరిరి. హైకోర్టును అడ్వకేటు గారు దీనిని బలపరచిరి అమరచింత రాణీగారి పక్షమున అబ్దుల్లా పాషా గారును పండిత్ రామా చారిగారును వాదించిరి.

అమరచింత రాణిగారి వాజ్మూలమునకై అబ్కారివ తేదికి పేషీ తాలూక్దారు గారు ఏర్పాటుచేసిరి.

— —

టప్పాఖాన

(ఒ. వి.) కొడులబాదు, మెహరు ౨౧

కొడులాబాద అందోలుతాలూకాలోని గ్రామంలో టప్పాఖాన ౧ వహమనుంచి ఏర్పడినది. జీ. విశ్వనాథంగారు టప్పాశాఖవారికోరిక ప్రకారం ధరావతు దాఖలు చేసినందున ఆ యున్నది. ప్రతినెలకు టప్పాఖర్చులు పదిరూపాయిలన్నర. ఇపుడు చుట్టుపట్ల అన్నిగ్రామములకు తెలిసినది. ఆదాయముకూడ ఎక్కువఅయియున్నది. ఇంతవరకు ౫ నెలలు వెళ్లెను. ౬ రూపాయిల ఆదాయము ఖర్చులుపోగా వచ్చియున్నది. ఇట్లున్నను మరలటప్పావారు ధరావతుకట్టవలెనని టప్పా తీసివేయబడునని తెలిపినారు.

— —

చతుర్భుజ లాల్ నారాయణ్ జీ
అత్తరు వ్యాపారులు.
ఉస్మానుబజారు హైద్రాబాదు.

మావద్ద అన్ని విధములైన స్వదేశ అత్తరు తైలములు అగరుబత్తీలు, కుంకుమపువ్వు, చాయ డబ్బీలు, జర్ద మొదలగునవి అమ్మబడును

హన్మకొండ గజాననమండలి

— —

(స్వ వి) హన్మకొండ. మెహరు ౨౦

శ్రీయూత గజాననమండలి (హన్మకొండ) వి క్రమసంవత్సర కార్యకారిణీవర్గము యెన్నుకోబడినది అందులో క్రిందివారుగలరు

అధ్యక్షుడు—శ్రీయుత వ్యాకరణం శాస్త్రిగారు
కార్యదర్శి ,, ఇమ్మడిశెట్టి వైకుంఠంగారు
సహాయకార్యదర్శి—కొలూరు సత్యనారాయణగారు వకీలు

వీరుగాక అయిదుగురు సాధారణసభ్యులు

యథాప్రకారముగా గణపతిఊరేగింపునకు అనుజ్ఞ ఇవ్వబడుటకు తహస్సీలుదారు గారికి దరఖాస్తుయిచ్చినారు ఇంతవరకు అనుజ్ఞ దొరికినటుల నే తెలుస్తున్నది. చందాలు వసూళ్లగుచున్నవి మందిరములోన అలంకారములు ప్రారంభమైనవి యీసంవత్సరపు కార్యక్రమము మిక్కిలి వైభవముగా జరుపుదురని తెలియుచున్నది. ఉపన్యాసములు, హరికథలు, భజన ప్రతినిత్యము జరిపెదరు

వరంగల్ గణపతిఊరేగింపునకు ఆజ్ఞదొరకలేదు ఇక్కడివారు చాలా ప్రయత్నము చేయుచున్నారు.

మురికి కాలువలు

ఈపురమున మాసమున కొకతూరి మురికికాలువలు శుభ్రపరుపబడును. ఇట్లు ఆలస్యముచేయుటచే దోమలు క్రిములు లెక్కకు మిక్కుటమై అనారోగ్యము కలిగించుచున్నది. మునిసిపాలిటీవారు శ్రద్ధతీసికొనకుండుటకు యేమిఅడ్డము వచ్చినదో తెలియదు.

— —

మధిరతాలూకా ఆంధ్రజనసంఘము

— —

తాలూకాసంఘము ఏర్పడిచి ఇంతవరకు అప్పుడె, రెండుమాసములు కావచ్చినవి ప్రచారకులు తాలూకాపర్యటనకై, బయలుదేరినారు. సంఘసభ్యులు గాచేయుటకు ప్రజలు ప్రచారకులను పలువిధమున, ప్రశ్నించుచుండిరి సంఘనియమములు తెలుసుకొనుటకు నియమావళిలేకుండెను. నియమావళిలేక సభ్యుడుగా జేరుటకు ప్రతివాదును సందేహించుచుండెను రైతుసముదాయమునకు ఈసంఘమువలన మీరు చేయుసౌకర్యములుఏవియో, ఇందుకు సెలవియ్యవలసినదిగా కోరుచుండిరి ప్రస్తుతము వీరలకు ప్రస్తుత మార్పులు సర్కారీ ఖర్చులు తప్ప అసలుఖర్చులులేకుండా స్థానిక సంఘసభ్యులు మాకుసహాయము చేయవలసియుండును స్థాని

గోదావరి వరదలచే నష్టము

— —

(స్వకీయ విలేఖరి) బూర్గంపాడు, ౧౯-౧౧-౪౯

ఈ సారిగోదావరి నదికి ఎన్నడూ లేనంతకంటె యెక్కువగా ప్రవహింపసాగినది ౪, ౫ తారీఖుల క్రింద బ్రహ్మాండంగా వరదలువచ్చి ఈ ప్రాంతతీరస్థగ్రామములను, భద్రాచలప్రాంతగ్రామములను చుట్టుముట్టి భయోత్పాదము కల్గించినవి. మాగ్రామముచుట్టు నీటిమయమై, ఒక సారైతే మహాసముద్రమధ్యంలో ఓడలోనిప్రయాణీకులవలే నిద్రలులేక జనులల్లల్లాడిరి కొన్నియిండ్లలోనీరుప్రవేశించెను, ఇంటివారు యితరచోట్ల తలలుదాచుకొనవలసివచ్చెను. గొమ్మూరుకు మోటారులు బందయ్యెను. భద్రాచలంనుంచి లాంచీలు, గోదావరియొడ్డుకు ఒకమైలుదూరములోనున్న మాగ్రామయిండ్లసమీపమువరకువచ్చినవి ఈ వరదలకుభయపడి గొమ్మూరు రైతులు రాత్రిల్లు మరొకచోటికి పోవలసివచ్చెను. నెలరోజులనుంచి తీవ్రవర్షములచే కిన్నెరసానికూడ ప్రవహింపసాగెను. టపాలుకూడ రెండు మూడురోజులు బందయ్యెను. భద్రాచల ప్రాంతమున తంతితీగలు కూడపాడగుటచే అచ్చటి టెలిగ్రాములు భద్రాచలంరోడ్డు స్టేషన్ నుండి పంపబడుచున్నవి. కొన్ని గ్రామాదులు నీటిమయమగుటచేవిశేషనష్టముకలిగియుండును. కొన్నిచోట్ల ఇప్పుడిప్పుడే నాటుకొబడిన వరిపైరులకు నష్టమగునని రైతులు భీతిల్లుచున్నారు. భద్రాచలములో దుకాణములన్నియు నీటితోనిండిపోయెను. చాలమంది యిల్లుఖాళీచేసిరి ఇంతటివిపరీతపరిస్థితులు, ఉపద్రవము ఈమధ్యకాలంలో రాలేదనుకొనుచున్నారు ఇపుడు గోదావరి తగ్గుచువచ్చున్నదేగాని పూర్తిగాతగ్గలేదు. అతివర్షములవలకూడ రైతులు పైరులు పాడగునని భీతిల్లుచున్నారు

తాలూకా ఆంధ్రజన సంఘము

వరంగల్ జిల్లాసంఘమువారి యాజ్ఞలప్రకారము ఇచ్చటిప్రముఖులకొందరు తాలూకాసంఘమును ఏర్పాటుచేయ ప్రయత్నించుచున్నారు. ఇందులకేమధ్యకొన్ని విరాళములుకూడ వేయబడినటుల తెలియుచున్నది రైతులయొక్క కష్టసుఖములను సక్రమపద్ధతులపైన సర్కారువారికి నివేదించుకొనుటకు ఎవరుయుభయపడవక్కరలేదు. ఇచ్చటిప్రముఖులును, జిల్లాసంఘమునకు ఎన్నుకోబడినసభ్యులును త్వరితములో తాలూకాసంఘనిర్మాణముజర్గించి జిల్లాసంఘసభను ఈప్రాంతమున జర్గించుటకు పాటుబడెదరుగాక. ఇందుకు తాలూకాలోనుండే ప్రముఖులు సంఘోద్దేశములనుగమనించి, సంఘకట్టుబాటులనుగుర్తెరిగి, కార్యక్రమమును జర్గించి ప్రజాహితసౌఖ్యములబడయుదురుగాక.

పాల్వంచ స్థానకట్టడములు

పాల్వంచకు ఒక మైలు దూరములో రోడ్డుప్రక్కనగల ఎత్తుప్రదేశమునందు రాజధానినగరమునకుతగినటుల కోర్టుఆఫ్ వార్డ్సువారు, క్రొత్త బిల్డింగులను నిర్మాణించుచున్నారు. పోలీసు మొహతమీం నా॥ ఆఫీసు జంగ్లాతు మొహతమీం సా॥ ఆఫీసు తహశ్శీలు, డివిజన్, మున్సిఫ్ కలిసి పెద్దఆఫీసు, టప్పాఖానా, చాలవరకు పూర్తియైనవి. ఇవి అన్నియు చాల ఆకర్షణీయముగ, చక్కని సొక్కుతో శృంగారముగనమర్చబడుచున్నవి అజానుసుంచి యిచ్చటకు కచ్చేరీలు మార్చబడునని తెలియుచున్నారు

— —

నాటక ప్రదర్శనము

— —

(స్వ వి) జనగామ, ఆగస్టు౨౧

ఇచ్చట డ్రామ హాలులో "ఆంధ్రమిత్రమండలి, హైద్రాబాదు" రిచే మధుసేవనాటకము ప్రదర్శింపబడినది సుమారు ౨౧ రూపాయలు వచ్చియుండిరి భోగము వారింటికు వెళ్ళితే కలిగేనష్టములు మద్యపానాదులవలన కలిగేనష్టములు అన్నియు బాగాచూపబడినవి

— —

[illegible]కాధికారులకు కోపమువచ్చునేమోయను భయము తాలూకా సంఘసభ్యులకుండెనకచ్చేరీలలో పుమ్ముమీకొక్కనితను అంచగొండుల పరిస్థితు, అట్లాగేయుండి, సంఘపరిస్థితులు మారవలసివచ్చెను. అని రైతులు ప్రచారకుల హెచ్చరించుటవారికి విచిత్రమైనవిషయమే కావున తాలూకాసంఘ కార్యనిర్వాహకసభ్యులు సేవలు నా, పరోపకార పరాయణులునూ యిచ్చుటనిరంతరము ప్రజాహితమె ముఖ్యోద్దేశముగలవారై యుండవలెను.

ఇట్లు రైతు శ్రేయోభిలాషి
వి- అనంతరాయశర్మ
(తల్లాడ)

పుసిరిక లేహ్యాము, చవనప్రాశావలేహ్యాము, గులకందు, గులాబు శర్బతులు

శిలాప్రవంగము

(Silapravanga)

అన్నివిధములైన భస్మములు, రసాయనములు, మాత్రలు, చూర్ణములు, ఆసవారిష్టములుకలిగి అందరచే ఆదరించబడిన కంపెనీ.

శ్రీధూత పాపేశ్వర పెన్వేల్ (లిమిటెడ్)

నోటు—ఒకేసారి తీసుకొనదలచినవారు మా ఏజన్సీతీసుకొనదలచినవారు నేడేఆఫీసులోకి ఉవచ్చును

హెడ్డాఫీసు —హరిపంత్ పెన్‌లేకర్ దవాఖానా

194 సుల్తాన్‌బజారు, మార్కెట్టుసమీపమున, హైదరాబాదు-దక్కన్

బ్రాంచీలు:—గుజరాత్ జనరల్‌స్టోర్, జుమ్మామసీదుయెదుట, శికింద్రాబాదు.

త్వరలో కోలుకొనుట

బక్‌ఫాస్ట్ టానిక్ వైన్‌ను తయారుచేసె బక్‌ఫాస్ట్ ఆశ్రమపు సన్యాసులు దేశమునకెంతయు సేవచేసినారు. ఒక రహస్యమైన పద్ధతిప్రకారము వారు దానిని తయారుచేసినారు. దినమునకు రెండుపర్యాయములు ఒక గ్లాసుడు చొప్పునపుచ్చుకొన్నయెడల జబ్బువలన కలిగిన బలహీనతను త్వరలో పోగొట్టును.

BUCKFAST TONIC WINE

సోల్ ఏజంట్లు:—
ప్యారీ అండ్ కో లిమిటెడ్, మద్రాసు, శికింద్రాబాదు.

Buckfast Tonic Wine

MADE BY THE MONKS OF BUCKFAST ABBEY ENGLAND

సూర్యోదయమప్పుడు

"టీ" మీద దృఢముగా నమ్మక ముండనిమ్ము: వేకువజామునందైనను, నాటి పనితీరిన సమయమునను మీకు ఉపకారియైనది. పనిచేయుచున్నను, విశ్రాంతికాలమునను శ్రమ పరిహారమును, చులకనయు టీ యిచ్చుచున్నది. ప్రొద్దుననుంచి సాయంకాలమువరకు యెన్నిసారులైనను టీ పుచ్చుకొనుడు. అందుచే పరమసుఖమనుభవింతురు.

సూర్యాస్తమయమప్పుడు

టీ చేయు క్రమము

శుద్ధమైన వేడినీరు. కొంచము వేడిచేసిన శుద్ధమైనపాత్ర. ఒకస్పూన్ టీ యొక్కొక్కరికిన్ని, మొత్తముగా నొక స్పూన్ యధికముగాను పాత్రలో వేసి, బాగుగా మరుగుచున్న నీటిని పోయవలెను. 5 నిమిషములు తాళి గిన్నెలలో పోసి పాలు చక్కెర చేర్చవలెను.

ఇంకా ఎప్పుడు త్రాగవచ్చునో తెలుసా?

1. [illegible] అనగా [illegible] లేచినప్పుడు.
2. 11 గంటలకు.
3. మధ్యాహ్న భోజనము [illegible]
4. [illegible]

ఎప్పుడైన ఎక్కడైన తేనీరు త్రాగవచ్చును

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది IK 118

ఇండియా తేయాకుల్లో శ్రేష్ఠము

LIPTONS WHITE LABEL TEA

LIPTON'S

లిప్టన్‌వారి వైట్ లేబిల్, టీగరల్, జాకూటీజాలు

చెవుడు

"చెవుడు పోనట్టిది" చెప్పుదుగాని, చెవికి సంబంధించిన మరియేజబ్బయినగాని పోగొట్టినట్టి ఒక [illegible] ఎంతకాలము నుండియున్న చెవుడైనను, నిష్ఫలము [illegible] పోవును [illegible] చెవుడు కొంచమైనను, ఎక్కువగానున్నను, పూర్తి చెవుడైనను, [illegible] [illegible]

[illegible] సమ్మోగ్ అప్లైన్స్ దుకాణ్ [illegible] ఏజెంట్లు.

[illegible]

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ శ్రావణ బ॥౧౫

సోమవారము

ఋణపరిష్కార సంఘాలు

మన హైదాబాదు రాష్ట్రములో రైతులఅప్పులను అనుకూలముగా పరిష్కరించి సహాయముచేయుటకై ప్రభుత్వమువారు ౧౩౪౭ ఫసలీలో ఋణపరిష్కార నియమాలను ప్రకటించిరి. తదనుసరణముగా ఋణపరిష్కార సంఘాలనుస్థాపించిరి. కాని ఈ సంఘాలు మొత్తము ౧౪౦ంకి మించిన తాలూకాలలో మొదటి సంవత్సరము కేవలము ౯ స్థలాలలోను రెండవసంవత్సరము ౧౭ స్థలాలోలను స్థాపించినారు.

ఈసంఘాలు తృప్తికరముగా పని చేయలేవు. అని ప్రభుత్వమువారే విచారముతో తెలుపుకొనినారు. కాని విచారపడుట అనవసరము. ప్రభుత్వమువారే తెలిపినట్లుగా ఇది కొత్తప్రయత్నము. బాకీలిచ్చినవారికిని తీసుకొన్నవారికిని ఈ విధానం అలవాటు కావలెను. ఏదైన కొత్త విధానమేర్పడిన ప్రజలు సాధారణముగా దానివలన లాభమా నష్టమా? అని పరికించిచూచుచుందురు. దానివలన లాభమేఅని తెలిసిన పిదపగాని దాని నాచరింతురు. అయితే యీఋణపరిష్కారమెట్టిదంటే ఒకరికి లాభమైన ఒకరికినష్టము. ఉభయులును లాభముపొందజాలరు. అట్లున్నను ఉభయవర్గాలకు ఏదోవిధముగా అనుకూలములు కల్పించవచ్చును.

మొదటిసంవత్సరము ౯ తావులందు సంఘాలుస్థాపించగా అందు ౨౯ ౪ లక్షల బాకీలను పరిష్కరించుటకై ౨౭౪౨ మంది విజ్ఞప్తులిచ్చుకొన్నారు. ఇది ఆశాజనకమగు అంశమే. ఋణపరిష్కర్తలు అప్పులలో మూడవభాగాన్ని కొట్టివేసి మిగతా రెండుభాగాలను డిక్రీచేసినారు. ఆమొత్తాని క్రిందికి నగదు ఇప్పించినది ౨౧౧౫ రూపాయీలుమాత్రమే. ఇచ్చటనే ఉన్నది లోపమంతా. పరిష్కారమునకు వచ్చినమొత్తము ఇంచుమించు ౩౦లక్షలు- నగదు ఇప్పించినది ఇంచుమించు ౨౦౦౦ రూపాయీలు మాత్రమే. అయితే భూమికూడా యిప్పించినారు కొందరికి. అది ౨౫ ఎకరాలవరకు మాత్రమే. మిగతవారికి ౧౪౭౨ ఎకరాలభూమిని ౬ ఏండ్లనుండి ౧౩ ఏండ్ల వరకు బాకీక్రిందికి అనుభవించి వదలిపెట్టునట్లు నిర్ణయించినారు- ఈ కరవుకాలములో, ధరలులేనికాలాలలో భూమినికట్టుకొని లాభంపొందే సాహుకారి మెట్టివాడుగానున్నాడో యేమో? ఒకదిక్కు వడ్డీ నష్టము. ఇంకొకదిక్కు అసలులో మూడవభాగము మొగిరిపోయినది. అటుతర్వాతనైనా నగదు మొగ్గమైనా సాహుకారిచూచువాలంటే అదిన్నీ లేదు. ఈ టంకము ఎగురగొట్టడంకూడా సారాసొటుమాట! కొన్ని తావులలో నూటికి ౯౦పాళ్ళు ఎగగొట్టించినారు. ఒక్కొక్కప్రాంతములో ఒక్కొక్కవిధముగా పరిష్కారము చేసినారు.

	నూటికి
ఔరంగాబాదు	౩౯ ౪
జాల్నా	౭౦
తుల్జాపూరు	౬ ౪
లాతూరు	౩౬ ౪
గుల్బర్గా	౨౭
చించోలి	౧౯
వరంగల్	౫౭
ఖమ్మం	౯౦ ౪
బాగాతి	౩౫

అందరికన్న ఖమ్మం అప్పుదారులదృష్టవంతులు. వారు ౧౦౦ రూపాయిలు అప్పుతీసుకొని ౯ రూపాయీలు మాత్రమే చెల్లించినారు. వరంగల్ ఋణగ్రస్తులు ౧౦౦ రూపాయీలు తీసుకొని ౪౬ రూపాయీలే చెల్లించినారు. అందరికన్న దురదృష్టవంతులు తుల్జాపూరు వారు. వారికి నూటికి ౬౪ రూపాయీలుమాత్రమే మాఫీ యియ్యబడినది.

ఈపరిష్కారాలను చూడగా ఒకరీతి, పద్ధతి, నియమము, లేనట్లున్నది. బారెడు మూరెడు ఎక్కువ తక్కువగా తమచిత్తమువచ్చినట్లుగా పరిష్కరించినారు. సాహుకార్లపైన బాగా కోపం వ్యక్తమైనది ఖమ్మం, వరంగల్ తాలూకాలలోనే. మన రాష్ట్రములోవలెనే బరోడారాష్ట్రములోను ఋణపరిష్కార సంఘాలు ఏర్పాటై పని చేయుచున్నవి. ఇంతవరకు తెలియవచ్చినదానివలన అచ్చట నూటికి సొటుపై ౧౬ రూపాయీలను తీసివేసి మిగతమొత్తాన్ని బాకీదారులు సాహుకారులకు ఇచ్చివేయునట్లుగా పరిష్కారాలు చేసినారు.

సాహుకారులు వడ్డీపైనజీవించువారు. ఇదివరలో చాలామంది నూటికి ౯౦ పాళ్ళకుపైగా విపరీతమైన వడ్డీలను తిన్నారు అయినను నూటికి ౫౦పాళ్ళకు పైగా వారి వడ్డీమొదలును మునిచినవారున్నారు కలరు. సాహుకారిసాధారణముగా కోర్టుకుపొయ్యేదానికిష్టపడడు కోర్టుకుపోతే కలిగే తిరుపతిక్షౌరము — సేగేదారుల ఖర్చులు, స్టాంపుఖర్చులు, వకీళ్ళఫీసులు, వారి మొహర్రిల ముడుపులు, ఓల్లర ఖర్చులు, సాక్షుల ఖర్చులు - పేషీ పేషీకి పుట్టుకొనివచ్చే కొత్త ఖర్చులు — ఇవన్నీ భరించుకొన్నతర్వాతకూడ జయమో అపజయమో? దేవునికేయెరుక. పైగా రెండు మూడు మురాఫాలు ఇంకేమైనాఅంటె నిగరానీలు ఇవన్నీ సరిచేసుకొని డిక్రీ పొందినన్నూ "అయ్యా నేను బీదవాడను ఇప్పించు కొంటాను" అంటాడు. మళ్ళీ గండపడినట్లే కావున యీఖర్చులన్నింటినీ తప్పించి నూటికి ౨౫ వరకు అసలుతీసివేసినా మిగతదైనను నగదుగా తనచేతిలో [illegible] లో తెగిపోవును [illegible] మార్గం భూమి గిరవుబెంకలను ప్రభుత్వమువారు [illegible] అప్పులిప్పించవలెను. ఈ అంశాన్ని కూడ ప్రభుత్వమువారు [illegible] గమనించినారు. ఇంతలో నేర్పాటుచేసి [illegible]

స్థలము- తీసివేయించిన అప్పుమొత్తం

"జ్ఞానేశ్వర్"

హైద్రాబాదు నిషాత్ టాకీలో ఇప్పుడు ప్రదర్శింపబడుచున్న జ్ఞానేశ్వర్ అనుటాకీ చాలా ఉత్తమశ్రేణిలో చేరియున్నది. కథానాయకుడు సుప్రసిద్ధభక్తుడు సంఘములో ఆచారదాసులైనవారు జ్ఞానేశ్వరునితండ్రిని ఘోరవిధముగా బహిష్కరించికష్టపెట్టుట చివరకు ఆతనితల్లిదండ్రులు ఆత్మహత్య గావించుకొనుట మొదటివిషాదకరమగు ఘట్టము

తర్వాత జ్ఞానేశ్వరుని ఆతనిఅన్నను తమ్ముని చెల్లెలిని సంఘము కష్టపెట్టుట ప్రదర్శింపబడినది. జ్ఞానేశ్వరభూమికనుధరించిన బాలుడు సుందరుడేకాదు. మంచిగాయకుడు. ఆకర్షణీయుడు. అభినయం లోపములేనది. అతనిఅన్నదమ్ములు చిన్నిచెల్లెలు ప్రతిపాత్రధారియు బహురసవంతముగా అభినయించినారు. చారిత్రకముగా మహారాష్ట్రుల ఉడుపులు వేషములు అన్నియు సరియైనరీతిగా తీర్చినారు ప్రతివ్యక్తియు బాగుగా నటించినాడు. ఉత్తమభక్తిరసాన్ని ప్రకటించుచున్న ఈటాకీని అందరునుచూచి ఆనందించదగినట్టిది.

"వందేమాతరం"

నాగపూరులో చదువు హైద్రాబాదు విద్యార్థిసంఘమువారు యిట్లు వ్రాయుచున్నారు "వందేమాతరంవిషయంలో ఉస్మానియాపైఅధికారులు అవలంబించినపద్ధతిని తీవ్రముగా ఖండించుచున్నాము. విద్యార్థుల యెన్నికలసందర్భంలో "ముజహర్" అనునతడు హిందూనిందనుచేయుచు మాట్లాడినవిషయాలపై అధికారులు చర్యతీసుకొనకపోయిరి . . . . . ఇట్టి సవరణకొంచెయుండిన మంచిపరిణామముండను. . . హైద్రాబాదుప్రభుత్వంవారు "వందేమాతరం" విషయమై పెట్టినఆంక్షను తొలగింతురుగాక. దేశాయివిద్యార్థిగావింపనున్న ఉపవాసదీక్షావిషయములోమా సానుభూతికలదు."

గోల్లకటికి ఆంధ్రబాలికల పాఠశాల

హైద్రాబాదు(దక్కన్(మొహరు ౨౧

గోల్లకటికి ఆంధ్రబాలికల పాఠశాలకు సదరు మొహతమీముగారువచ్చి బాలికలను పరీక్షించి సంతృప్తిజెంది గ్రాంటులో ౭౫రూపాయీలను హెచ్చించుటకు విద్యాశాఖాధికారికి శిఫారసు చేసిరి పాఠశాల భవనము చిన్నదిగానుండుటచే వేరే సొంతభవనమును కట్టించుటకై హెచ్చరించిరి పాఠశాల నిర్వాహకాధికారులు కూడ యీవిషయ మాలోచించుచున్నట్లు తెలియుచున్నది

ఇదివరకు మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవపు నిధినుంచి యిచ్చినవేయిరూపాయిలు, ఆప్పుడప్పుడు చందాలవల్లవచ్చిన ధనము, అంతయుకలసి మొత్తము రెండువేల రూపాయీలు పాఠశాల కమిటీవారి అనుమతితో శ్రీగుమ్మండ్ల బాలకృష్ణయ్యగారివద్ద వడ్డీతో ఉంచబడియున్నవి

ప్రకటించబడని వ్రాతలు

ఈక్రిందివిషయములను గూర్చి మాకుచేరియున్న వ్రాతలను ప్రకటించజాలనందుకు చాల విచారపడుచున్నాము –

౧) ఔరంగాబాదు [illegible] మార్కె(అనవసరము)

౨) సిరిసిల్లతాలూకా గాలిపల్లి పాఠశాల సహోపాధ్యాయుని విషయంలో ఆక్షేపణ (వ్రాసినవారిసంతకము ఊరు, టపాపు మున్నగువివరము లేవు)

౩) ఆసిఫాగాదునుండి ఒకవకీలుగారు పంపిన అభిప్రాయము (తెలుగులోవ్రాసి పంపదగును)

౪) బాల్యవివాహములను గూర్చి డాక్టర్ టి అర్. [illegible] గారి అభిప్రాయము

౫) ప్రాచ్యపాశ్చాత్యకవుల కవిత

౬) బాల్యవివాహములనుగూర్చిన వ్యాసము (ఈయువ్యాసమై వ్యాసాలకాలము ప టించజ)

౭) [illegible] సంస్థము

౮) పేరెత్తుల నిరీక్షణ

౯) [illegible]

[illegible]

న్యాయమని సెలవిచ్చినారు ఇది చాలా గొప్పవిషయము ఇదెంతత్వరగా ఏర్పాటైతే అంత ఉత్తమము. రైతులును బాగుపడుదురు సాహుకారులుకూడా ఏదోవిధముగా తృప్తిపడుదురు.

బాల్కను ప్రాంతములో ఆందోళనకర స్థితి

సరిహద్దుల సంఘర్షణలు

రుమేనియాహంగిరీల సంభాషణలు భగ్నమైనసంగతిని గతసంచికలో చూచియుంటిమి. ఇపుడు ఇటలీ, జర్మనీలు ఆరెండుదేశముల వివాదమును పూర్తిగ పరిష్కారము చేయుటకై కృషిచేయుచున్నారు. హంగరీప్రతినిధులుసంభాషణలు భగ్నమైనతర్వాత తమరాజ్య ప్రధాననగరమగు బుడపెస్టుకుచేరినతర్వాత బుడపెస్టులో నుండు ఇటలీ, జర్మనీల రాయబారులు అగస్టు ౨౬వ తేది హంగరీవిదేశాంగమంత్రియగు కౌంట్ జాకీగారి నిచూచిరి జాకీగారు బుడపెస్టులోని రుమేనియా రాయబారితోకూడ సంభాషించిరి. హంగరీకోరికలను రుమేనియాతీర్చుటకంగీకరించినచో సంభాషణలను తిరిగిప్రారంభించుటకు సిద్ధముగా నున్నట్లు తెలుపుచు హంగరీరుమేనియా ప్రతినిధులను సంభాషణలకై తమరాజ్యమునకు రమ్మని ఆహ్వానించినది కాని రుమేనియాజవాబుఏమో తెలియలేదు. ఒకవైపు ట్రాన్సిల్వేనియాలో ప్రజలు ట్రాన్సిల్వేనియాను రుమేనియానుండి ఖానీయరాదను అభిప్రాయమును ప్రకటించుటకై సభలుచేయుచున్నారు. అట్టి సభయొకటి కజ్ లో అగస్టు ౨౭వ తేది జరిగెను

రుమేనియా- రష్యా సరిహద్దువద్ద సంఘర్షణ

బెసరేబియాను రష్యాకిచ్చినతర్వాత ఏర్పడిన రష్యా రుమేనియా మధ్యసీమవద్ద అగస్టు౨౭వ తేది సంఘర్షణలుజరిగినవి. ఒకరుమేనియావిమానము, ఒకరష్యావిమానము సరిహద్దునందు ఘాల్షియోపై క్రిందకూల్చబడినవి. దీనివిషయమై రష్యావారు రుమేనియాప్రభుత్వమువారికి వెంటనే ఆక్షేపణ తెలిపిరి రష్యాలో రుమేనియా రాయబారియగు గఫెన్కుగారు అగస్టు౨౯వ తేది రష్యా విదేశాంగమంత్రి మాలటోవుగారిని సందర్శించి సంభాషించినపుడు, రష్యారుమేనియా సంబంధములవిషయమై మాలటోవుగారు కొంత అభయమిచ్చినారట. కాని మరల రుమేనియారష్యాల మధ్యసీమయందుఒకసంఘర్షణజరిగినది, ఒక రుమేనియావిమానమును మూడురష్యావిమానాలు క్రిందకూల్చెను. ఇదిఆందోళనకరముగనున్నది ఇంతటితో ఈసంఘర్షణలు అంతమగునని ఆశతో నున్నారు అయితేఎటునుండివచ్చినను జాగ్రత్తగానుండుట మంచిదనుతలంపుతో, రుమేనియావారు సైనికాధికారులయొక్కయు సేనలయొక్కయు సెలవును రద్దుచేసినారు రిజర్వు సేనలనుకూడ మ్యాటిలోకిపిలిపించినారు రష్యావైపునుండే రుమేనియాసరిహద్దునుండి కొన్నిసహాయసైనికదళములను, కొన్ని సివిల్ సంస్థలను తొలగించివేయబడినను, సేనమాంతయు కదలకుండయుంచబడెనట.

రుమేనియా- హంగరీల సరిహద్దులో సంఘర్షణ

రుమేనియాహంగరీల మధ్య సరిహద్దులోకూడ సంఘర్షణలు కొన్నిదినాలనుండి జరుగుచునేయున్నవి ఈసంఘర్షణలో ఎవరిదిమొదటితప్పో తెలియుట కష్టముగానున్నది. రుమేనియావారు హంగరీపైనను, హంగిరివారు రుమేనియాపైనను ప్రథమదోషము నారోపించుచున్నారు రుమేనియావారు కోబ్రిజానుండి ట్రాన్సిల్వేనియాకు పంపినసేనలు వాటికినిర్ణయించినస్థలాకు నాక్రమించినవి. కూప్ఫసాంగిరీలో డిబ్రెసెజ్ వద్ద రుమేనియావారివిమానముఒకటి హంగరీవిమానముకొకదానిని అగస్టు ౨౭వ తేది ఉదయం౧౧గంటలవేళ ఎదుర్కొనట కాని హంగరీవిమానముక్రిందవిమానాశ్రయమునందు దిగినతర్వాత రుమేనియావిమానము తూర్పుదిశవైపు వెళ్లిపోయెను. హంగరీప్రభుత్వమువారు ఈసంఘటనను గూర్చి తమకు సంబంధించినఆక్షేపణను రుమేనియా ప్రభుత్వమువారికి వ్రాసిపంపిరి

దీనికివ్యతిరేకముగా అగస్టు౨౮వ తేదినాటిక రుమేనియాసైనికాధికారులుగావించిన ప్రకటనలో హంగరీసైనికవిమానాలు పోయినకొలది [illegible]లలో అనేకపర్యాయాలు రుమేనియా సరిహద్దులు దాటివచ్చినవని యు. రుమేనియా ఎంతగాతట్టుకొనినను, మరలమరలవచ్చి రుమేనియాయుద్ధకరపత్రాలను జారవిడిచినవనియు, ఇట్టిసంఘటనలను జరుగకుండచేయుటకై గైకొన్నచర్యలనుకూడ అతిక్రమించి అగస్టు ౨౭వ తేది ఒక హంగరీ విమానము పెహ్యాని అను గ్రామముపై ఎగురుటచే రుమేనియా విమానముకానిని ఎదిరించి వెనుకకుతిరుగగొట్టెనని యుచెప్పబడినది. అగస్టు ౨౭వతేది ఒకహంగరీవిమానము సాటుల్మారే అనుచోట విమానాశ్రయముపై మరతుపాకులు ప్రేల్చి, ఆసుబాంబులను వేసెనట ఆవిమానాన్ని రుమేనియావారి విమానములుఎదిరించి కొరిగైపడదగినట్లుచేసి, అందలి వైమానికులను అరెస్టుచేయించిరట.

ఈప్రకటనను హంగరీవార్తా రిసర్చ్యూరీ ప్రకటనఖండించినది హంగరీవారివిమానము అగస్టు ౨౭వ తేది బెర్గడాజ్ వద్ద ఎగురుటను సాధనచేయుచుండగా, రుమేనియావారి విమానములు దానినిఎదిరించి రుమేనియావారి రాజ్యములోదింపెనని హంగరీవారనుచున్నారు. హంగరీ విమానంలో బాంబులుండెనట. విమానము భూమికితాకునంతవరకు బాంబులను విమానములో ఉంచుచో, అవి బుల్లప్రేలి విమానం కాలిపోవునని భయపడి హంగరీవైమానికులుముందుగా బాంబులనుక్రిందపడవేసి, తర్వాతవిమానమును దించిరట. అంతేగాక ఇటీవలకొన్ని వారాలనుండి హంగరీవారివిమానములు ఎగురుటను సాధనచేసికొనచుండ రుమేనియావారి విమానాములు వాటిని ఎదిరించినవట

ఈ ప్రకారము ఒకరిమాటనొకరు ఖండించుకొన్నను ఇపుడుగమనించదగినది సరిహద్దులవద్ద రుమేనియా హంగరీలకును, రుమేనియా రష్యాలకును సంఘర్షణలు జరిగినసంగతియే. ఈసంఘర్షణ పెద్దదైనచో బాల్కను ప్రాంతములో యుద్ధపుచిచ్చు లేరగలదు. కాబట్టి ఈచిచ్చుకు అవకాశము లేకుండ వ్యవహారములన్నిటిని సర్దవలెననికాబోలు హిట్లరుగారు ఆస్ట్రియా ముఖ్యపట్టణమగు వియన్నాలో అగస్టు ౨౯వ తేదినాడు జర్మనీ విదేశాంగమంత్రియగు రిబ్బెన్ట్రాఫ్ గారును, రష్యావిదేశాంగమంత్రియగు కౌంట్ సియానోగారును హంగరీ విదేశాంగమంత్రియగు జాకోగారును, రుమేనియా విదేశాంగమంత్రియుకలిసిసంభాషణలుచేయవలెనని ఏర్పాటుచేసి తదనుసారముఅందరికిని ఆహ్వానాలుపంపించిరి.

నాలుగురాజ్యాల సంభాషణలు

రుమేనియా, హంగరీల విదేశాంగమంత్రులు జర్మనీ ఆహ్వానప్రకారము వియన్నాకు చేరుటకు ముందే రిబ్బెన్ట్రాఫ్ గారును, సియానోగారును కలిసిహంగరీ, రుమేనియాలకీయదగిన సలహాను నిర్ణయించుకొనినట్లువార్తలవల్ల తెలియుచున్నది.

హంగరీ రుమేనియాల విదేశాంగమంత్రులును, జర్మనీ, ఇటలీలవిదేశాంగమంత్రులును కలిసి అగస్టు ౨౯వ తేది మధ్యాహ్నము సంభాషణలను ప్రారంభించిరి ప్రాథమిక చర్చలు జరిగినపిమ్మట మరునాడుమరలచర్చలు సాగించునట్లు నిర్ణయించిరి.

అగస్టు ౨౯వ తేదిరాత్రి ౯౪ గం. లకు రుమేనియా క్రౌన్ కౌన్సిలువారు సమావేశమై వియన్నా సంభాషణలవిషయమై ఆలోచించినట్లు చెప్పుకొనుచున్నారు.

ఇపుడు హిట్లరు రుమేనియాపక్షమును, ముసోలిని హంగరీపక్షమును బలపరచుచున్నట్లు చెప్పుకొనుచున్నారు. కానినిజమెంతయో ముమ్ముందుగాని నిర్ధారణగా తెలియజాలదు.

అగస్టు ౧౯వ తేదినాడు రష్యా ఉపవిదేశాంగమంత్రి రష్యా రుమేనియాల సరిహద్దులో రుమేనియాసేనల దౌర్జన్యములనుగూర్చి ఆక్షేపణ తెలుపు ఒకపత్రమును రష్యాలోని రుమేనియా రాయబారికి అందజేసెను. మరియొకసారి ఇట్టిదెర్యజరిగినచో ఓర్చుకొనజాలమని అపత్రములో తెలియజేయబడెను. మరల అగస్టు ౨౯వ తేది రష్యాఉపవిదేశాంగమంత్రి రష్యా, రుమేనియాల సరిహద్దులో రుమేనియావిమానాలు రష్యాదరిపై దౌర్జన్యములనుచేసెనను ఆక్షేపణగల ఒకపత్రమును రష్యాలోని రుమేనియారాయబారికి అందజేసిరి మొదటిఆక్షేపణపత్రానికి రుమేనియారాయబారి సమాధానమును రష్యాప్రభుత్వమువారికందజేసెను రష్యా రుమేనియాలమైత్రిని చెడగొట్టునట్టి ఎపనినిగాని చేయువలదని సరిహద్దులో రుమేనియాసేనల కాజ్ఞనొసగినట్లును, రష్యావిమానాలు సరిహద్దులనుదాటి రుమేనియాప్రదేశంలోకి వచ్చినట్లును ఆసమాధానపత్రములో తెలుపబడెను. రెండవ ఆక్షేపణకు శీఘ్రంలోనే సమాధానమీయవలెనని రష్యావారుకోరిరి

ఇదిఇట్లుండ, రష్యాలోనిజర్మనీ, ఇటలీలరాయబారులు రుమేనియా రష్యాపలుకుబడికి గాక జర్మనీపలుకుబడికి లోబడియుండునని హెచ్చరికచేయుపత్రమును రష్యావిదేశాంగమంత్రి ఆగస్టు ౨౦ వ తేదినాడు ఎప్పుడును తలపెట్టినట్లు వార్తవచ్చినది.

రుమేనియా హంగరీల వివాదపరిష్కారము

వియన్నాలో నాలుగు రాజ్యాల విదేశాంగ మంత్రులును ఆగస్టు౩౦వతేదినాడుకూడ ఆలోచనలుచేసినారు తుదకుఏకోఒక సమాధానమును గూర్చి అందరునుఒప్పుకొనినారు. దీనివిషయమై రుమేనియాక్రౌన్‌కౌన్సిలు ఆగస్టు ౩౧వ తేది రాత్రిసమావేశమై అసమాధానమును అంగీకరించుటకు అత్యధికసంఖ్యగల ఓట్లచే తీర్మానించెను. ట్రాన్సిల్వేనియా రైతు నాయకుడగు డాక్టర్‌మనియోగారు దీనికిఖ్యతిరేకులైయుండిరి కానిజర్మనీ ఇటలీలు రుమేనియాకు అంత్య సందేశములను పంపినట్లును దానిపైవిధిలేక రుమేనియా క్రౌను కౌన్సిలువారు అపరిష్కారమున కంగీకరించినట్లు ను తెలియుచున్నది. అందుచే తుదకు ఒడంబడిక పత్రముపై వియన్నాలో సంతకములు చేయబడినవి. ఈఒడంబడికచే హంగరీకి ట్రాన్సిల్వేనియాలోనుండి ౪౫౦౦౦చదరపు కిలోమీటర్ల ప్రదేశము క్లజ్‌జిల్లాతో సహాయ మిప్పించబడినట్లును, తక్కినరుమేనియా నంతయు విశ్చిన్నము కాకుండ కాపాడుటకు జర్మనీ,ఇటలీలు మాటనిచ్చునట్లును ఒడంబడికలోగలదు. హంగరీరుమేనియాలలో అల్పసంఖ్యాకులగు జర్మనులరక్షణను గూర్చికూడ ఒడంబడికలు గావించుకొనబడినవి.

కాని ట్రాన్సిల్వేనియాలోనిప్రజలు ట్రాన్సిల్వేనియాను హంగరీసేనలుగాని జర్మనీసేనలుగాని ఆక్రమించుకొనుటకు సహించజాలమనతీవ్రముగా ఎదురుతిరుగుచున్నారు. ముందేమి యగునో చూడవలసియున్నది.

—

హైదరాబాదు హిందూమహాసభ

—

ఆంధ్రమహాసభ స్థాయిసంఘ ప్రకటన

—

హైదరాబాదు(దక్కన్), మెహరు ౨౫

ఇటీవల హైద్రాబాదులో సమావేశమైన హిందూమహాసభలో స్థానికపత్రికలలో ౨౦౧౯ ప్రముఖుల నామావళి యుక్తియుక్తముగా ప్రకటించబడినది. పత్రిక చదివే పాఠకునికి కార్యకారిణీసభవారు చేసియుండినతీర్మానమును ఎవ్వరు లక్ష్యపెట్టనట్లుగ స్ఫురించె ధోరణిలో వార్తలు ప్రకటింపబడినవి కొన్నివార్తలు సత్యదూరమైనవికూడ ప్రకటింపబడినవి. శ్రీ బూర్గులరామకృష్ణారావుగారు నేను హిందూమహాసభలో అవరణలోకినైనను వెళ్ళలేను. కాని మేము ఉభయులము హిందూమహాసభలో చేరినామని వార్తలు ప్రకటింపబడినవి.

పత్రికలలో ప్రకటింపబడిన ఇతర ప్రముఖులకు కార్యాలయమునుండి లేఖలుపంపి కనుగొనగా, మాఉద్యమ కార్యకర్తలు సభ్యులు ఎవ్వరును హిందూమహాసభలో ప్రతినిధులుగా కాని లేక ప్రజామండలి సభ్యులుగాగాని వెళ్లలేదనియు హిందూమహాసభ కార్యక్రమంతో తమకు ఏలాటి సంబంధములేదనియు. వినోదార్థము ప్రేక్షకులుగా వెళ్ళితిమనియు, సమాధానములు వచ్చినవి, ఈలాటిజవాబులుయిచ్చినవారిపట్టిక ఈక్రింద నుదహరింపబడుచున్నది

౧ శ్రీయుత కంకిశ్రీనివాసరావుగారు ౨ మిట్టా లక్ష్మీనర్సయ్యగారు ౩ పులిజాల వేంకటరంగారావుగారు ౪. గోపాలరెడ్డిగారు నల్లగొండ, ౫. శ్రీనివాసరెడ్డిగారు ౬. కే. వేంకటరామారావుగారు హుజూరునగరం. ౭. బూర్గుల రామకృష్ణారావుగారు ౮ కేశవరావుగారు ౧౦ బొజ్జా నర్సింలుగారు.

వీరుకాక ఇంకొకొందరి అంధ్రప్రముఖుల పేర్లు పత్రికలలో ప్రకటింపబడినవి. కాని వారు ఆంధ్రమహాసభ[illegible] కర్తలకారు [illegible] తో సంబంధములేని యితరాంధ్రులు. యచ్చట హిందూమహాసభలో ప్రతినిధులుగా పాల్గొనినవారివిషయమై మాకేమి ప్రసక్తిలేదు.

ఇట్లు

రామచంద్రరావు

[దీనితోబాటు పంపించిన సమాధానాలప్రతులను మాకుపంపినారు. అందుకొందరు తాము ఏకోపనిమీద ఆబాటుసైపోవుచు లోపలీచుచ్చట ఏమోమాత్రమని హిందూమహాసభలో ౩ గంటలు తర్వాత లేచిపోయితిమనియు, ఒకరు తమకు గోలకొండ వచ్చుచుండినను పాలుమాలికచేత ౧౦ ౧౨ దినాలుగా పత్రిక తెంచి మాడనందున సభలోమాట్లాడితినని అదికాక తాలీయన్యాయములో దాఖల్ అయుండనియు, ఒకరు[illegible] వెళ్ళనియు తేన్కిన వారు [illegible] జెళ్ళి[illegible] మహాభాగ్యము [illegible] జాబు వ్రాసినారు ౧౦ మందిలో [illegible] ముంచి జాబు పంపబడినవి. ఈజాబుల సారాంశము తెలిపినాము. జాబులను స్థానాభావముచే ప్రచురింపజాలము మేము ఈచర్చను అపవేసిన ఎన్నియోదినాలకు ఆంధ్రమహాసభవారీవార్త ను పంపినను "బుద్ధిపూర్వకముగా" "ప్రతికూలవైఖరని" ప్రదర్శించుచున్నామనుకొనకను గుర్తిగా కుండుటకై ఆంధ్రమహాసభా పక్షాన నే పక్షపాతమువహించి యింతమాత్రమైనను ప్రకటించుచున్నాము ఇకమీదట యీచర్చనుగురించిన వాదాలనుగాని సమాధానాలనుకొని ప్రకటించుమని మకొకమారు తెలుపుకొనుచున్నాము.

గో. ప. సం]

—

గోలకొండ డైరీ

రెండుదినాలలో ౨౫౦ ఖర్చైపోయినవి

మా డైరీలోని విశేషాలేమనగా?

౧. ఉర్దూడైరీలకంటె చౌక. మంచి గ్లేజుకాగిదాలమీద అచ్చైంది. సాధారణముగా యితర డైరీలసైజు ౩ × ౫ అంగుళాలు. ప్రతి ౧కి న్వ ౧-౦-౦ ఖరీదు. మా డైరీ అంతకన్న పెద్దది. సైజు ౪ × ౫½ అంగుళాలు. ఖరీదు ౧౨ అణాలు అనగా ఉర్దూ డైరీకన్న పెద్దది. ధరలో దానికన్న నాలుగు అణాలు తక్కువ.

౨. ఉర్దూడైరీలగో ఆరంభంలో కొన్నివిషయాలు వ్రాయుచుందురు. అవి కేవలం ఖానూనీ విషయాలు. అవికూడా ౪౦ లేక ౫౦ పుటలకన్న ఎక్కువ ఉండవు. మా డైరీలో ౧౫౦ పుటల విషయాలున్నవి.

౩. ఈ ౧౫౦ పుటలలోని విషయాలేవంటే— శకాలు, చక్రవర్తి, రాజు, యువరాజుల బిరుదులు, నిజాంరాష్ట్రిచరిత్ర, జనాభాపట్టీలు, జిల్లాలు, తాలూకాలు, శాసనసభ- ఇప్పటిది- ముందు రానున్నది- బాబెహుకూమతు శాఖలు — వాటిక్రింది కచ్చేరీలు, సుంకముల ధరలు, మొగలాయి టపా, ఇంగ్లీషుటపా, తంతీవివరాలు, రాష్ట్రిములోని చారిత్రికస్థలాలు, జాగీర్లవివరాలు. సర్ఫేఖాసు. బాబెహుకూమతు సభ్యులు, పటేలుపట్వారీల స్కేళ్ళు, రైతులహక్కులు, రైతులఅధికారాలు, పట్టాదారులు, జమాబందీ ముఖ్యవిషయాలు, భూమిపన్నులు, అధికారుల చర్యలు వర్తకసంబంధాజ్ఞలు, న్యాయస్థానరుసుములు, స్టాంపు శాసనములోని ముఖ్యవిషయాలు, వెట్టిచాకిరి, దేశీరాజుల గౌరవార్థపు తోపుకాల్పులు, రాష్ట్రిపత్రికలు. విజ్ఞానవిషయాలు, (ప్రపంచచిత్రాలు) సర్కారీ సెలవుదినాలపట్టీ, జాగీరు రైతుల హక్కులు, పంచాంగం పీఠిక, హిందువుల పండుగల పట్టీ, కార్తులపట్టీ. పూర్తి పంచాంగం ఇవన్నీ కాకుండా ఉర్దూలిపి భాషలోనే వకీళ్ళకు పనికివచ్చే నమూనా ఫారములుకూడా ముద్రించి చేర్చినాము.

ఇవి యీడైరీలోనివిశేషాలు. ఖానూను సంబంధమగు విషయాలువిపులముగాహావాలాలతో వ్రాయబడియున్నవి తర్వాత ౩౬౫దినాలకుగాను ౩౬౫పుటలను ఏర్పాటుచేసినాము పైగా ౧౩౫౦ ఫసలీలోని ఆజూర్ నెల ౩౦ దినాలపుటలుకూడా యెక్కువగా ముద్రించినాము. ఈప్రకారము ౩౬౫ + ౩౦ మొత్తము ౩౯౫ పుటలకు ౩౯౫ దినాలకుగాను నిర్ణయించి ముద్రించినాము. ప్రతిపుటపైన ఈస్వీ, శకము, ఫసలీ హిజ్రీ నాలుగు తేదీ లిచ్చియున్నాము.

డైరీవెల చందాదారులకు క్యాలికో బైండుది

౧౨ అణాలు మాత్రమే-

చర్మపుపీపు మూలలు గలది- రు ౧. పూర్తిచర్మమునది రు ౨

చర్మమునవి ఆర్డరుపైననే తయారు చేయబడును-

ఇతరులకు ౨ అణాలు ఎక్కువ

మేనేజరు గోలకొండపత్రిక,

హైద్రాబాదు-దక్కన్ అని వ్రాసి తెప్పించుకోగలరు.

ఉస్మానియా విద్యార్థుల అల్లరి

ప్రభుత్వ ప్రకటన

ప్రభుత్వప్రకటనశాఖవారు గతసోమవారము నాడు ఉస్మానియాకళాశాలా విద్యార్థులు కావించిన అల్లరుల సంబంధములో ఈ క్రిందివిధముగు పత్రికా ప్రకటనను గావించియున్నారు.

ఉస్మానియా విద్యాపీఠములోని కొందరువిద్యార్థులు టికెటులేకుండా ౨౬ ఆగస్టునాడు రైలులో ప్రయాణముచేసిన సందర్భములో జరిగిన విషయాలనుగురించి విపులమైనవిచారణను ప్రభుత్వమువారు చేయుచున్నారు. ఇప్పుడు ప్రభుత్వమువారు తమకందిన రెండువిధాలైన కథనములను ప్రకటించుచున్నారు ఒకపక్షంవారు చెప్పేదేమనగా— ఈయేడుమంది విద్యార్థులు టికెటులేకుండా ప్రయాణముచేసి తప్పుచేసినారు. కాచీగూడాస్టేషన్‌లో టిక్కెటుక్రయం చెల్లించుమంటే చెల్లించడంలేదని నిరుగబడినారు. అప్పుడువారిని రైల్వేపోలీసువారు రైల్వేశాసనమందలి ౧౧౨వనుండి ౧౨౩వసూత్రాల ననుసరించి అరెస్టుచేసి పోలీసుస్టేషనుకు తీసుకొనిపోయి జాబితాప్రకారము వారినిశోధించినారు. విద్యార్థుల జోబీలనుతడవుటలో షిర్వానీలను విడిపించినందులకు వారికి కోపంవచ్చింది. ఈవిద్యార్థులు పోలీసువశములో నుండగా ౨౦౦ మందికి పైగా విద్యార్థులు గుంపుగా వచ్చినారు. పోలీసు వశములో నున్నవారిని తుదకు విడిపించుకొనిపోయినారు. ప్రో వైస్‌ఛాన్సలర్ వారినందరిని తమహాస్టలులకును ఇండ్లకును వెళ్లిపొమ్మని బోధించిపంపివేసినారు స్టేషన్ హౌసు బంగ్లాకు కొంతధ్వంసనముకలిగింది. మరునాడు ప్రొద్దున ౧౦ గంటలకు రైలులో విద్యార్థులు నిండుకొని కాచీగూడ స్టేషనులోదిగినారు. ముందుదినము టికెటులేని విద్యార్థులనుపట్టుకొన్న టికెటుకలెక్టరును పోలీసువానిని వెదకులాడినారు ఒక మనిషినిచూచి వాడేతమకు కావలసినవాడని తలచివానిపైబడికొట్టినారు. రైల్వేపోలీసు అధికారులు మధ్యఅడ్డమురాగా వారినికూడాకొట్టినారు. విద్యార్థులు స్టేషన్ మాస్టరుగదిలోపలికిపోయిరనియు, అచ్చటనష్టముకలిగించిరనియు, చెప్పబడుచున్నది. అటుపైవారు విద్యాపీఠముబాటపట్టినారు.

మధ్యాహ్నకాలసమీపములో వారుయూనివర్సిటీనుండి జామె రైలుస్టేషనుకు వెళ్లినారు స్టేషన్‌పైదాడి మొదలుపెట్టినారు. అచ్చటిసామానులను తలక్రిందుచేసినారు, అల్మారీలను పగులగొట్టినారు టికెట్లనుగుంచిచెరిగివేసినారు. ఇతర ఖాతాపుస్తకాలకును ఇదేపనిచేసినారు. స్టేషన్ గడియారాన్ని తుక్కు తుక్కు చేసినారు. ప్లాటుఫారంచట్టూనాటిన కట్టర్లనూ ఊడబెరికినారు ప్లాటుఫారం దీపాలను, మెట్లను నుసిచేసివేసినారు. ప్లాటుఫారం బెంచీలను రైల్వేలైనుకు అడ్డముగగా జోడించినారు. అటుతర్వాత లెవెల్ క్రాసింగుగేటువద్దకువెళ్లినారు సిగ్నల్ తంతిలను కోసివేసినారు అక్కడమరికొంత సామానును ధ్వంసచేసిదానినిన్నీ రైలు లైనుకు అడ్డముగా పడవేసినారు.

ఆదేసమయంలో కాచీగూడానుండి ఒకలోకల్ రైలువచ్చింది అదిఆపబడినది. కొందరు విద్యార్థులా రైలులోని గార్డును ఇతరులను బలవంతముగా బయటికీడ్చినారు మరికొందరు విద్యార్థులు ఇంజనుముందుండు లైటును తునకలుచేసి గులగొట్టినారు డ్రైవరుపేరుగల ప్లేటును లాగివేసినారు రైలుపైరాళ్ళవర్షముకురిపించినారు గార్డును మరియు టికెటుకలెక్టరును మర్దించినారు, ... కొందరువిద్యార్థులు రైలులోని మగప్రయాణీకుల నుదిగుటకై నిర్బంధించినారు. వారినాప్రకారము ... రైలుకిటికీలను దీపాలనుపగులకొట్టినారు,

విద్యాపీఠము ప్రొక్టర్లును, అధికారులును ఎంతవారించినను వినకుండా ఒకలైనుగా ఏర్పడి ప్రధానమంత్రి గారియింటికి ఊరేగింపు మొదలుపెట్టినారు వైస్‌ఛాన్సలర్ గారు స్వయముగాపోయి మీరుచెప్పుచున్న వార్తలను తెలుపుదును లెఅని అన్నను వినకుండా విద్యార్థులు ప్రయాణంకట్టినారు.

ఒకమైలుదూరము వారిట్లునడిచినతర్వాత నావ్యులరు ఒక పెద్ద ఉద్యోగిద్వారా విద్యార్థులకు వార్తపంపినారు ప్రధానమంత్రిగారు జబ్బుగానున్నందున కొందరివిద్యార్థులనుమాత్రమే పంపితే వారితో మాట్లాడగలరనిచెప్పి పంపినారు. కాని విద్యార్థులు అయధికారిమాటలను వినవంలేదని నిరాకరించి ఊరేగింపు సాగించితిరి. ప్రధానమంత్రి గారిబంగ్లాకు ౧౧౦గజాలదూరంలో ౨౫ మంది పోలీసుజవాను చిన్నచిన్న పోలీసుబెత్తాలు చేతపట్టుకొని నిలబడియుండిరి వారు విద్యార్థులను అవిధంగా గుంపుగా పోవద్దనియు ఒకచిన్నసమితిని పంపుమనియు ప్రాధేయపడిరి కాని ఊరేగింపువారు ముందుకునెట్టుకొనుచు వినిపించుకోకుండా వెళ్ళిరి. కొద్దిమంది పోలీసులను ప్రక్కకునూకివేసిరి దగ్గరనే పైలుకట్టుకలను. దానిపైకల రాళ్లనుతీసుకొని పోలీసులపైరువ్విరి. ఇటుపై ఈ విద్యార్థులు ప్రధానమంత్రిగారిబంగ్లాలో బలవంతముగా జొరబడిరి కూతలువేసిరి ప్రధానమంత్రిగారికి జబ్బుగానుండుటచేత డాక్టర్లు కదలవద్దని మందలించినా వారులెక్కపెట్టక విద్యార్థులతో మాట్లాడుటకై బయటికివచ్చిరి. కాని విద్యార్థులకూతలవలన స్వాములచేత ఒకగంటకాలమువరకు ఏమిన్నీ మాట్లాడజాలకపోయిరి. "మీలోకొందరిని మీపక్షంగా మాట్లాడేదానికి నిర్ణయించిపంపండి" అని వారుచెప్పగా మొదటవిద్యార్థులు వంప్రటలేదని తిరుగబడిరి నవాబు బహద్దరుయార్జంగువంటి ప్రభావముగల పెద్దమనుష్యులను ఈలోగా పిలిపించియుండిరి అట్టివారుకూడా విద్యార్థులకు శాంతిబోధచేసినను అంతయు వ్యర్థమయ్యెను. తుదకువిద్యార్థులలో బాధ్యతగలకొందరు తమప్రతినిధులను నిర్ణయించుటకు తక్కినవారిని ఒప్పించిరి, ఈప్రతినిధులు తమకోర్కెలను తెలుపుకొనిరి. ఈ విషయంలో విచారణలు చేయింతునుఅని ప్రధానమంత్రిగారు తెలిపిరి, ఈ విధంగా మూడుగంటలకాలం అచ్చటఉండినతర్వాత విద్యార్థులు వెళ్లిపోవునట్లుగా వారికినచ్చజెప్పిరి. ౨౫ మంది పోలీసుసిబ్బంది గొప్పఅధికారులున్ను దెబ్బలుతినిరి. కొందరికి తగిలినదెబ్బలు ప్రమాదకరముగానున్నవి.

విద్యార్థులు ఛాన్సలర్ గారియెదుట చెప్పుకున్నకథయేమనగా తమసోదరుల (టికెటులేనివారి) డ్రెస్సును శోధనచేసినందున తమకు అవమానంకలిగిందని భావించుచున్నారు కొందరు రైల్వేపోలీసుఅధికారులు తమతో మొరటుగా వర్తించినారట రైల్వేస్టేషనులో ఒకపోలీసుఅధికారి ముస్లిమ్-నిజాం గారి యూనిఫారం గురించి అవమానకరంగా మాట్లాడినాంట ... ఇంటివద్ద "మస్లెలీగార్డ్" అయినదని మొరపెట్టిరి. దానివలన కొందరికి గాయములుతగిలినవి విద్యాపీఠంలో పోలీసుదళములను గురించి తమకు ప్రత్యేకవాహక సౌకర్యములనుగురించి తెలుపుకున్నారు ఈ విషయాలను మరియు జరిగిన అల్లరులకు బాధ్యత యెవరిమీద యెంతెంతవరకు ఉంటుందో ప్రభుత్వమువారు విచారణచేయించుచున్నారు ... జరిగిన అంశాలనుగురించి ప్రభుత్వంవారు చాలావిషమదృష్టితో (taken a serious view) ... న్నారు ఇంతలో ఒక ప్రత్యేకకమిటీని విచారణక్రమేర్పాటు చేయనున్నను ఆ తీరును ప్రజలు కాని ... అనుకూలంగా ప్రవర్తించి ... చేసిన ... స్థానమును ... ప్రార్థించుచున్నారు.

సర్ఫెఖాసు కార్యదర్శి కార్యాలయమున ఉద్యోగుల మార్పులు

హైదరాబాదు(దక్కను), మెహరు ౨౬వ ముబారకవ ప్రభువుగారి యాజ్ఞానుసారము ముస్తఫాఅలీ మువ్వంతాలూక్దారు రెండు సంవత్సరములకాలము నాటికి ౯౫౦ ప్రకారము హెచ్చింపువేతనముతో షర్ఫ్‌డివిజన్‌పై నియమింపబడిరి

సయ్యద్ గౌసు తహశీలుదారుగారు దివానిపదవినుండి నాటికి ౨౦౦రూపాయల హెచ్చింపువేతనముతో నియమింపబడిరి. వీరు యిదివరకు మాలగుజారీలో సహాయ కార్యదర్శిగానుండిరి ప్రస్తుతము సర్ఫెఖాసు సహాయ కార్యదర్శిగా నేర్పడిరి.

అబ్దుల్లాసా॥ గారు అత్రాఫ్ బల్దాజిల్లాపై మదద్గార్ తాలూక్దారుగా నియమింపబడిరి

మీరుమోమినలీ ప్రస్తుత అత్రాఫుబల్దమదదుగారుగా పనిచేయుచున్నవారిని సిల్వడ్ తహశీలుదారుగా నియమించిరి. తాత్కాలికముగా సిల్వతు తహశీలుదారుగా పనిచేయుచున్న పం. హరినాథ్ రావుగారిని వారి పూర్వస్థానమునకు పంపిరి,

---

జాగీరు ప్రజా సంఘము

హైదరాబాదు(దక్కను) మెహరు ౨౬వ పైసంఘ కార్యాలయము హైద్రాబాదు పీల్ఖానాలో శ్రీసదన్‌లో స్థాపింపబడియున్నది ఈకార్యాలయమునుండి అప్పుడప్పుడు రైతుల అవసరంకొరకు ప్రభుత్వాజ్ఞలను తెలుపుటకు ప్రజాసేవకులు కావలెను. అట్టివారు తమ విలాసాలనుతెలిపితే వారితో అవసరముకొలది గౌరవార్థవుపని తీసుకొనబడును. ఈవిధంగా ఈసంఘానికతోడ్పడే ప్రజాసేవకు లెందరుందురో తెలుసుకొనగోరుచున్నారు

శైవమహాపీఠము

విక్రమ సంవత్సర శ్రావణ బహుళ ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి (ఆగస్టు ౩౦వ, ౩౧వతేది, సెప్టెంబరు ౧) లను ౨౬వ శైవమహాజనసభ వరంగలులో శ్రీయుత పోలా వెంకటపాపయ్యగారి గోదాములో జరుపుబడ్డు యుంపబడినది కనుక శైవమతాభిమానులందరు సభకువిచ్చేసి కార్యక్రమమున పాల్గొని సభను విజయాకృతముగా జేయుదురని ఆశించుచున్నాను

ఇట్లు
భండారు రాజేశ్వరరావు
ఆహ్వాన సంఘాధ్యక్షుడు

జామేఉస్మానియా స్టేషను మూసివేయుట

హైదరాబాదు(దక్కను). మెహరు ౨౬వ జామేఉస్మానియా స్టేషన్‌పై మంగళవారమునాడు ఉస్మానియా విద్యార్థులు పడి కొన్ని నష్టములను ... చేసి యుండిరి యిప్పడు తెలియవచ్చినదేమన ఈ రైల్వేస్టేషను మూసివేయబడినది

యుద్ధనష్టమునుండి సరకులకు రక్షణ

వర్తకులకు నిర్బంధభీమాపద్ధతి

ఇండియాప్రభుత్వమువారి క్రొత్తఆర్డినెన్సు

బ్రిటిషిండియాలో భూమిమీద గాని, నదులు కాలువలు మొదలగుదేశాంతర్గతములు జలప్రదేశములమీద గాను ఉండు సరకులకు నిర్బంధ భీమాపద్ధతి ప్రవేశపెట్టుచు ఇండియాప్రభుత్వమువారు అగస్టు ౨౭ వ తేదినాడొక ఆర్డినెన్సును ప్రకటించిరి సరకులమ్మి వ్యాపారముచేయువారెవరైనను జిల్లా ముఖ్యపట్టణములో గాని, రాష్ట్రముఖ్యపట్టణములో గాని ఉండి, ౨౦ వేల రూపాయిల న్న ఎక్కువసరకులు, వారివద్ద నున్నచో అట్టివ్యక్తులు, తమను కలుగు యుద్ధమువల్ల నష్టములకలుగుచో అనష్టపరిపూర్తికై భీమాచేయవలెనని ఈఆర్డినెన్సు నిర్బంధించుచున్నది

కిస్తీరేటు నెలకు అర్ధణా

నూరురూపాయలవిలువ సరకుకు నెలకుఅర్ధణాచొప్పున కిస్తీకనూలుచేసెదరు. మూడు నెలఅపాటు ఈరేటుఅమలులో నుండును. తరువాత అప్పటిపరిస్థితులనుబట్టి అవసరమున్నచో రేటుమార్పుమాట యోచింపబడును.

భీమాకంపెనీలుచేయుపని

ఆర్డినెన్సు ప్రకటింపబడినను నిర్బంధ భీమాపద్ధతి వెంటనే అమలుజరుపుటకు వీలుండదు. ఎందుకనగా ఈపద్ధతిని అమలులో పెట్టుటకొరకు, ఇండియాప్రభుత్వమువారు భీమాకంపెనీలను తమఏజంట్లనుగా (ప్రతినిధులుగా) నియమించుకొనుటకు తగినఏర్పాట్లు ముందట పూర్తిచేయవలసియుండును. భీమాకంపెనీలతో ఇటువంటిఒడంబడిక చేసికొనుటకు ఇండియాప్రభుత్వవాణిజ్యశాఖసభ్యుడు సిమ్లాలో ఆకంపెనీలప్రతినిధులను సమావేశపరచుచున్నారు.

తక్కువసరకువారు

రెండువేలరూపాయిలకన్న తక్కువవిలువగలసరకులున్న వర్తకులు వారిష్టపడిననే భీమాచేయవచ్చును. లేకున్న లేదు. తమవద్దనున్న మొత్తముసరకు ఎంతైనను భీమాచేయుటకు నెలకు ౫ రూపాయిలచొప్పున నయినగాని, అంతకుపైబడిన ఎంతకాలపరిమితియైనను ఒకేమారు ౧౦ రూపాయలుగానైన, గాని చెల్లించిన చాలును.

సంస్థానములకు వర్తింపదు

ఈనిర్బంధపద్ధతి సంస్థానములకు వర్తింపదు కాని ఇట్టిపద్ధతిని సంస్థానములలో అమలుపరచుచు సంస్థానప్రభుత్వములు శాసనములను చేయవచ్చును.

స్టాంపుపన్ను లేదు

ఇట్టిభీమాపట్టాలకు (పాలిసీలకు) స్టాంపుపన్నుఉండదు.

ప్రభుత్వప్రకటన

నిర్బంధ భీమాపద్ధతిని సమర్థించుచు ఇండియాప్రభుత్వమువారు చేసినప్రకటనయీ క్రిందివిధముగానున్నది:

దేశములో సరకులు విచ్చలవిడిగా ఒకచోటినుండి ఒకచోటికి రవాణాకాగలిగినగాని సరకులకెరలు పడిపోకుండనుండవు ఇట్టిరవాణాలు విచ్చలవిడిగా జరుగవలెనన్నచో యుద్ధనష్టమునకు గురియైనను నష్టము భర్తీయగునట్టి భీమాపద్ధతి యుండితీరవలెను లేకున్న, దేశములో యుద్ధాపాయము తటస్థించునని అనుమానమున్న ప్రదేశమునకు సరకులుకొనిపోవుటకు భయపడవలసివచ్చును. దేశములో యుద్ధమువల్ల సరకులకు నష్టముకలుగుటకు కొన్నిచోట్లలోమాత్రము ఎక్కువఅవకాశమున్నది గాని ఇతరప్రాంతములలో అంతఎక్కువఅవకాశములేదని వాదించవచ్చును, కాని భీమాకు పట్టుకుప్పుఅంతయు పూర్తిగా అట్టిఅవకాశము ఎక్కువగానున్న ప్రాంతముల వర్తకులమీద నే పడవేయుట గాని, వివిధప్రాంతములకు వేరువేరు ప్రీమియమురేట్లను నిర్ణయించుట గాని చాలా అన్యాయముగానుండును. అంతేకాక, పైన చెప్పినట్లు సరుకులు ఒకచోటినుండి ఇంకొకచోటికి విచ్చలవిడిగా రవాణాయగుచుండుటకు ఆటంకముగా గూడనుండును. కనుక దేశములోఅన్ని వర్తకస్థలముల వర్తకులు సమానముగా కిస్తులుచెల్లించి భారము సమానముగా పంచుకొనునట్లు చేయుటకై ఈపద్ధతిని బ్రిటిషిండియాఅంతటను నిర్బంధమొనరించుట ఆవశ్యకమైనది కొద్దిమందివర్తకుల సరకులకు యుద్ధముచే కలుగగల నష్టమును భర్తీచేయుటకు పలుయుధనమును సమకూర్చుకొనుటకై ఇండియాప్రభుత్వమువారు దేశములో అన్ని ప్రాంతముల వర్తకులవద్దర కిస్తీలరూపముగా సొబ్బు వసూలుచేయుదలచుచున్నారన్న సిద్ధాంతము సరియైనదగవలెను

మినహాయింపులు

ఈకిస్తీచెల్లించి ఇట్టిభీమా చేయుచో, యుద్ధేతరకారణములవల్లకలుగు అగ్ని ప్రమాదములవల్ల కలుగునష్టముకూడ భర్తీచేయబడునని చెప్పినచో, సాధారణ అగ్నిప్రమాదములకు సంబంధించిన భీమావ్యాపారము వెనుకబడిపోవునని ప్రభుత్వమువారుగ్రహించి అట్టిఏర్పాటు చేయుటలేదు.

సరకులకుతప్ప భవనములు, యంత్రములుమొదలగు స్థిరాస్తులకుఈనిర్బంధప్రభీమాపద్ధతివర్తింపజేయకపోవుటకు కారణమున్నది. అందుకుభీమాపద్ధతి అనుసరణీయముకాదు. ఇట్టివాటికి యుద్ధముచేకలుగునష్టమెంత ఎప్పటికప్పుడు లెక్కవేయుచు, దేశములో ఇట్టివాటికికలిగిన మొత్తము నష్టమునుబట్టి నష్టములో ఎంతభాగము భర్తీచేయ్యవలెనో యుద్ధానంతరము పార్లమెంటుతో కలిసి నిశ్చయించుటకు ఇంగ్లండులో ఏర్పాటుగావించిరి. ఇండియాలోగూడ అట్లొనరించుటనుగురించి ఇండియా ప్రభుత్వమువారు విచారణచేయుచున్నారు.

భీమానిధి

"యుద్ధోపద్రవభీమానిధి-అనుఒకనిధిని వర్తకులుచెల్లించు కిస్తీలతో ఇండియాప్రభుత్వమువారు నిర్మించెదరు సరకులకు యుద్ధోపద్రవమువల్ల నష్టముకలిగినట్టి వర్తకులకీయవలసిన మొత్తములు ఈనిధిలోనుండి ఇచ్చివేయుచుండుటకు తమఏజెంట్లుగాపనిచేయుటకు నియమించిన భీమాకంపెనీలకు భీమాకంపెనీలులేనిచోట్ల నియమించిన ఇతరఏజెంట్లకు ఈయవలసిన మొత్తములుగూడ ఈనిధినుండియే భరించెదరు. ఈనిధిలోనిసొబ్బు చాలనిసందర్భములో అవసరముగా ఎంతడబ్బవసరమో అసొబ్బుమ ఇండియా ప్రభుత్వంవారు తమ ఆదాయమునుండి, ఈనిధికి అప్పుగాఇచ్చెదరు. ఈనిధిలోనుండి భరించవలసిన మొత్తములకన్న ఎక్కువడబ్బు నిధిలో ఉన్నట్లు తోచినప్పుడు. ఆఎక్కువడబ్బును ఇండియా ప్రభుత్వమువారు తమవారికొదాయములో చేర్చుకొనెదరు.

వర్తకులయొక్కయు. అగ్నిప్రమాద భీమాకంపెనీలయొక్కయు వ్యవహార స్థలముల పరిశీలనకు ప్రభుత్వమువారికి ఈఆర్డినెన్సు ప్రకారం మధ్ధికారముండును

యుద్ధనష్ట భీమాకు అర్హములైన నష్టములు

యుద్ధముచే ఎట్టినష్టము ఈ భీమానిధి నుండి భర్తీచేసెదరనగా,

(౧) శత్రువుప్రయోగించు అయుధములచే కలుగునష్టము, విషవాయువులు. ద్రావకములుగూడ ఇట్టిఆయుధములక్రింద చేరును.

(౨) ప్రేలుడుబాంబులు గాని, ఇతరవి నాశకరములైన వస్తువులవల్లగాని కలుగునష్టము

(౩) శత్రువుగాని శత్రువునెదురొక్కను కాలములలో మనపక్షమువారేచేయు కొట్లాటవల్లగాని, శత్రువిమానముల తాకిడివల్లగాని, శత్రువిమానముల నెదుర్కొనుటలో మనవిమానములతాకిడివల్లగాని, అవిమానములువేయు బాంబులు మొదలగువాటివల్లగాని కలుగునష్టము

ఈభీమాపట్టాలజీవితము మూడు నెలలు తరువాత మరల మూడు నెలలకొకమారు క్రొత్తపట్టాలు పొందవలసియుండును

భీమాచేయరాని సరకులు

పండుచున్న ధాన్యములు, వృక్షములు, ఎద్దులు, గనులలోనుండితీసి పరిశుద్ధపరచనిఖనిజము ఆభ్రకము, ఇనుము తుక్కు, బంగారము వెండి మొదలగువిలువగల లోహములు, తైలవర్ణపుచిత్తరువులు చేతిరంగుచిత్తరువులు, తపాలాస్టాంపులు నూరుఏండ్లకన్న పురాతనమగు చిత్రకళావస్తువులు యును వీటిని భీమాచేయుటకు వీలులేదు

శ్రీ రాజగోపాలాచారిగారి క్రొత్తసూచన

స్టాబోల్గి ప్రభువు అనుకూల్యము

ముస్లింలీగువారి ప్రాతికూల్యము

ఆచారిగారి సమాధానము

లండన్, అగస్టు ౨౭.

"(౧)మహమ్మదీయ ప్రధానితోకూడిన జాతీయప్రభుత్వమును కేంద్రమున నేర్పరుపవచ్చ ననియు. మహమ్మదీయప్రధాని తనకయిష్టమువచ్చినమంత్రివర్గము నేర్పరుచుకొనవచ్చుననియు శ్రీసి రాజగోపాలాచారిగారు గావించిన సూచన శ్రద్ధగావిచారింపదగినది సమస్య పరిష్కారము కావలసినచో ఆమెరీగారు వెంటనే భారతదేశమునకువచ్చును. ఒడంబడికకలిగించుటకు వారికి సంపూర్ణాధికారము లొసంగబడవలెను"అని బ్రిటిషుపార్లమెంటుఅని ప్రభువులసభలో ప్రతిపక్షవర్గనాయకుడగు స్టాబోల్గిప్రభువు చెప్పెను

"ఇప్పుడు బ్రిటిష్ప్రభుత్వమువారు భారతదేశమున కొసంగదలచుచున్నదానిని వారు హృదయపూర్వకముగా నే యొసంగదలచు చున్నారని నానమ్మకము. కొందరుమహమ్మదీయులు కోరునట్లు భారతదేశమును రెండుగావిభజించుట అనర్థదాయకమని నా యభిప్రాయము. వెంటనే అమెరీగారు భారతదేశమువెళ్ళవలెను ఒడంబడికకుదుర్చుటకు ఆయనకు సంపూర్ణాధికారము లొసంగవలెను. భారతదేశసమస్యను పరిష్కరించుటకిదియే ఉత్తమ మార్గము. రాజగోపాలాచారిగారిసూచన శ్రద్ధగా విచారింపదగియున్నది. సమస్య పరిష్కారమగుటకువీలుకలదు గొప్పయిబ్బందులేమియునులేవు. కాంగ్రెసును ప్రతికూలురుగానున్న మహమ్మదీయులు కాంగ్రెసుతో కలిసిపనిచేయునట్లుచేయుచో సమస్యాపరిష్కారము సుకరమగును.

విమర్శలకు ఆచారిగారి సమాధానము

తాత్కాలికముగ యుద్ధము ముగియువరకు ఇండియాకేంద్రప్రభుత్వమునకు ముస్లింలీగు సభ్యుడెవరుగాని ప్రధానిగనుండవచ్చుననియు, వారెన్నుకొనుమంత్రులు శాసనసభకుబాధ్యులుగనున్న చాలుననియు సి.రాజగోపాలాచారిగారు చేసిన సూచనకు ముస్లింలీగు ముఖ్యనాయకు లాక్షేపణ తెలిపినారు. ముస్లింలీగు కార్యసంఘసభ్యులగు మిస్.యం.గపూర్ సర్దార్ ఔరంగజేబుఖాన్ గార్లును, మహమ్మదాబాదు రాజాగారును రాజా సాహెబు [illegible] సూచన ప్రకారము ముస్లిం [illegible] హిందూ సభ్యులు [illegible]. ఆమంత్రివర్గము హిందువులకెక్కువగానుండే శాసనసభలో నెగ్గలేకపోవును కొట్టబడియాసూచనను ముస్లింలీగువారు అంగీకరించజాలరని చెప్పినారు అందుకు రాజగోపాలాచారిగారిట్లు సమాధానము ప్రకటించినారు.

మంత్రివర్గమువారు శాసనసంఘమునకు బాధ్యులు కావలెనని కోరినపుడు శాసనసంఘములో హిందువులసంఖ్యయే మిక్కిలి హెచ్చుగానున్నదిగనుకను అజయెల్లప్పుడును హెచ్చుగానే వుండునుగనుకను ముస్లింలీగువారు నియమించిన ప్రధానమంత్రివల్ల యేర్పరుపబడిన మంత్రివర్గము కొన్నినెలలలోనే తొలగిపోవునని మీరువ్రాసినారు. శాసనసంఘము హిందువులసంఖ్య అత్యధికముగా నుండగూడదనుటకు భారతదేశములో హిందువులసంఖ్య అత్యధికముగా వుండగూడదనుటకు వాకేమియుభేదము కనుపడుటలేదు

భారతస్వపరిపాలనమనగా హిందువుల పరిపాలనమేఅని మీఅభిప్రాయపడుచున్నారు. ఇటువంటిఅభిప్రాయమును ముస్లింలీగు నాయకులలో చాలమందికివున్నది దేశములో చాలఅల్పసంఖ్యాకసంఘములున్నను ఆసంఘాల అభిప్రాయాలకు విలువయుండదని ఒక్కహిందువుల అభిప్రాయప్రకారముమాత్రమే పరిపాలన జరుగుచుండుననియు మీరుభావించుచున్నారు. అందువల్ల ఇండియాముస్లిము హిందూఖండముఅని రెండుఖండాలుగా విభజింపవలెనని మీరు కోరుచున్నారు. పంజాబులో ౧౩౦లక్షలమంది ముసల్మానులున్నారు హిందువులు సిక్కులుకలసి ౧౦౭లక్షలమందియున్నారు ఈవిభజనపద్ధతికి ౧౩౦లక్షలమంది ముసల్మానులును అంగీకరింతురనుకొన్నను తక్కిన ౧౦౭లక్షలమందియుఅంగీకరింతురా? లేక ఆరాష్ట్రములో యేర్పడనున్న ముస్లింప్రభుత్వమువారి నిర్ణయాలకు తక్కినగ౧౦౭లక్షలమందికూడ అంగీకరించవలెనని మీరు నిర్బంధింతురా, అట్లునిర్బంధించిన అక్కడను ఆ అల్పసంఖ్యాకసంఘముల అభిప్రాయమును తృణీకరించుట తటస్థించదా!

"ఇట్లే బెంగాలులో ౨౭౦లక్షలమంది ముసల్మానులును, ౨౨౫లక్షలమంది హిందువులును వున్నారు. అక్కడకూడ హిందువులు విభజన పద్ధతికి అంగీకరించరు.

భారతదేశములోవున్న ౩౫కోట్లమందిప్రజలలోను ముస్లిములు దాదాపు ౯కోట్లమందివున్నారు. అనగా ౧౦౦కి ౨౨ వంతునవున్నారు. బెంగాలులోను. పంజాబులోను ముస్లిములుకొనివారు ౧౦౦కి౫౫వంతునవున్నారు ఆరెండురాష్ట్రాలలోను ముస్లింప్రభుత్వంవారు ప్రజలలో సగంమంది అభిప్రాయమును తృణీకరించుచుండ మొత్తముఇండియాలో నాలుగవవంతుకూడా తక్కువగానేయున్న ముస్లిముల అభిప్రాయప్రకారమే ప్రభుత్వము జరుగవలెనని కోరుట యేలాటి న్యాయము'

వైద్యవిద్యార్థులపై తీవ్రచర్య

కటకము, అగస్టు ౨౭.

ఒరిస్సా మెడికలుస్కూలు విద్యార్థులు ౩౩ మంది ౧ సంవత్సరకు పాఠశాలకు రాకూడదని ఒరిస్సా ప్రభుత్వమువారు ఉత్తరవుగావించిరి. పాఠశాల నిబంధనలలో మార్పులుజరిగినందునను ఇద్దరువిద్యార్థులు పరీక్షకు కూర్చుండవీలులేదని మెడికల్ ఎక్జామినేషను బోర్డుగావించిన నిర్ణయమునకును కొంతకాలమునుండియు విద్యార్థులలో ఆందోళన ప్రబలియుండెను. అగస్టు ౨౭ తారీఖున ౨౭ మంది వెవలగొట్టబడిరి తరువాత పైవిద్యార్థులసభచేసి యిందును అసమ్మతిదెలుపుచు తీర్మానించిరి. ౩౩ మంది విద్యార్థివసతిగృహమును వదలిపెట్టివెళ్ళిరి ఈ ౩౩ మందియిప్పుడు ఒక సంవత్సరమువరకు పాఠశాలకు రావీలులేదని ఉత్తరువుచేయబడెను. ఇదివరలో అధికారులు చూపినదయ ఫలింపకపోయెనని ప్రభుత్వప్రకటనము తెలుపుచున్నది.

సభలుజరుపరాదని ౧౫ మందివిద్యార్థులపై ౧౪౪ సెక్షను ప్రకారము నోటీసులు జారీచేయబడెను.

ఇండియాకు బ్రిటిషు మంత్రి ప్రతినిధి రాక

సిమ్లా, అగస్టు ౨౭

బ్రిటిషు సప్లయి మంత్రి ప్రతినిధులుగ అలెగ్జాండరు రోజర్ గారును మరిఅరుగురును ఇండియాకు వచ్చుచునారు. వీరికి సహాయులుగ ౧౫ మంది నిపుణులు సలహాదారులువత్తురు. ఇండియాలో ఆయుధములు తయారుచేయు కేంద్రములను వీరు పరిశీలింతురు. ఇండియా దక్షిణాఫ్రికాదేశములు గాకమరియే యితర సామ్రాజ్యదేశములకు పోదురో తెలియదు. అలెగ్జాండరు రోజర్ గారు గోరులలో దాగిచేయు ప్రింరియుద్ధమునకు సంబంధించిన వ్యవహారములను పరిశీలించుడైరెక్టరు జనరలుగ గతయుద్ధసమయమున పనిచేసిరి. ఇప్పుడు టాంకుల నిర్మాణమునకు సంబంధించిన ముఖ్యాధికారిని ఇంగ్లండులో పనిచేయుచున్నారు.

తూర్పుసామ్రాజ్యదేశముల ప్రతినిధులసమావేశములో రోజరుగారిని, వారితోవచ్చువారును కలిసి ౨౫గురు పాల్గొందురు. భారతదేశమునకు ౫ గురు ప్రతినిధులుగనుందురు. వీరికి ఇండియాప్రభుత్వమువారి సప్లయిసభ్యులు నాయకులుగానుందురు.

శాసనసభ

హైదరాబాదు దక్కన్, మెయిరు ౨౩

హైదరాబాదు శాసనసభలో రెండేండ్లవరకు నవాబు రహమత్ యార్ జంగు బహద్దరు గారు సభ్యులుగా నియమింపబడినారు.

అమెరికాకు బ్రిటిషునౌకా, విమానముఖ్య కేంద్రకాలు

బ్రిటిషువారికి అమెరికా ఋణవిముక్తి

బ్రిటిషువారు అమెరికావారికి ౯౯ ఏండ్లపాటు ... లో నౌకాకేంద్రములను ౯౯ ఏండ్ల కౌలుపై ఇచ్చినసంగతి మావిదితమే. ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుగారు బ్రిటిషు పూర్వ మహాసంగ్రామములో అమెరికా యిచ్చియుండిన అప్పుమొత్తమునంతేయు రద్దుచేయువిషయమై ఆలోచించుచున్నారు. ఇదిరద్దుచేసినచో అమెరికాలో క్రొత్తగా అప్పుసంపాదించుకొనుటకు హక్కు బ్రిటనుకు లభించును.

అమెరికా, కెనడాల ప్రభుత్వములు సంయుక్తరక్షణసంఘమొకదానిని ఏర్పాటుచేసియుండిరిగదా! అందులో అమెరికా ప్రతినిధులను రూజ్వెల్టుగారు ఆగస్టు ౨౪ వతేదీ ఒకచోట సమావేశపరచి వారితో నాలోచించిరి. వారలుకై న్యూయార్కు మేయరు లాగార్డియాగారిని తమ అధ్యక్షునిగా నెన్నుకొనిరి. ఆగస్టు ౨౬ వ తేదీవారు కెనడా ప్రతినిధులతో కలిసి చర్చించుటకై కెనడాకు బయలుదేరిరి. అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ నౌకాశాఖవారు కప్టెన్ ఓ. యం. రీడ్ గారిని కెనడా ప్రధాననగరమగు ఆటావాలో తమనౌకా, విమానశాఖల ప్రతినిధిగా నుండుటకై నియోగించిరి.

అమెరికారక్షణసన్నాహము

అమెరికా ప్రభుత్వమువారు తమదేశమునకు మాత్రమేగాక అమెరికా ఖండమునకంతటికిని రక్షణ కట్టుదిట్టములు చేయజూచుచున్నారు. రూజ్వెల్టుగారు నిర్బంధసైనికరక్షణవెంటనే ఏర్పాటుచేయబడుట మంచిదని తలచుచున్నారుగాని ఇప్పుడు అమెరికా శాసనసభవారు దానికిసమ్మతించక కొంతమందివరకుమాత్రమే దానిని ఆమోదించినారు. అమెరికా ప్రభుత్వ ప్రధానసేనాధిపతి మధ్య అమెరికాలోను, దక్షిణ అమెరికాలోను ఉండే ప్రతిప్రజాస్వామికప్రభుత్వమును తమతమ ప్రధానసైనికాధికారులను అమెరికా రక్షణ సన్నాహములతో పరిచయము సంపాదించుటకై పంపవలసినదని కోరినారు. ఆగస్టు ౨౪ వ తేదీనాడు అమెరికా ప్రభుత్వపు స్టేట్ సెక్రటరీగారు అమెరికా ఖండపు ప్రజాస్వామికప్రభుత్వములకుకూడ యుద్ధోపద్రవము తప్పదని ప్రజలకు హెచ్చరించినారు.

బెర్ముడా విమానాశ్రయము అమెరికాకివ్వబడునని బెర్ముడా శాసనసభలో ఆగస్టు ౨౪ వ తేదీనాడు ప్రకటించినారు.

జర్మనీ–స్పెయినుల ఒడంబడిక

జర్మనీ స్పెయినులమధ్య ఇప్పుడు అమలులో ఉన్న ఒడంబడికతోపాటు ఇంకొకదానిపై మాడ్రిడ్‌లో సంతకాలు జరిగినట్లు రోమ్ రేడియో ప్రకటించినది.

జర్మనీ ఆక్రమించిన ప్రదేశాలలో పరిస్థితి

లండన్, ఆగస్టు ౨౫

జర్మను ఆక్రమణమునకులోనైన దేశాలలోని క్రొత్త ఆర్థికవ్యవస్థ ఎట్లుండబోవుచున్నదియు ... (ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్) ఫెడరేషనువారు వివరించినారు. బెల్జియంలో ఏప్రిల్ నాటికి ౧౭౦౦౦౦ నిరుద్యోగులుండగా, ఇప్పుడు ౫౫౦౦౦౦ మంది ఉన్నారు.

హాలెండు సేనలు నిలువచేసుకున్న ఆహారమును జర్మనులు వాడినారు.

బెల్జియంలో నూటికి ౧౨ అంగుళాలు, హాలెండులో నూటికి ౨౫ అంగుళాలు అదనంగా కరెన్సీని జర్మనీ లేవుపుచ్చుకున్నది. దేశ పునర్నిర్మాణ కార్యం హాలెండునిరుద్యోగులచేత చేయిస్తున్నారు. ౧౬ మొదలు ౧౮ ఏండ్ల వయస్సుగల బాలురను పంటకోతలలో పనిచేయుటకు హాలెండునుండి జర్మనీకి పంపించుచున్నారు.

నార్వేలో చాలమంది జాలరుల పడవలూ, రైతుల గుర్రాలూ తీసుకొనబడినవి. ఒక పట్టణంలో మాంసం అమ్మేవారు, రొట్టెలు అమ్మేవారు దుకాణములు తెరచిన అరగంటలో సరకు యావత్తు అమ్ముడయిపోయినది.

డెన్మార్కులో ఆహారపుధరలు విపరీతముగా హెచ్చిపోయినవి. జర్మనీలో పనిచేయుటకు డెన్మార్కు కార్మికులు కూడా [illegible] గ స్వదేశానికి రాకడానికి వీలులేదు.

బ్రిటిషుసేనల [illegible]

ఆగస్టు ౨౫ తేదీ సుమారు [illegible] బ్రిటిషు సేనలు సోమాలీలాండ్ [illegible].

తుర్కీ

[illegible] తుర్కీ [illegible] ప్రజల ఇంకొక [illegible] చేయుచున్నది. [illegible] దలి ఇస్తాంబుల్ అను పట్టణములో ప్రసిద్ధమైన జర్మను పుస్తకశాలలలోని ఒకముఖ్యశాఖ, ఇట్లే ఒక ఇటాలియను పుస్తకవిక్రయశాలలోని ఒకశాఖను తుర్కీ పోలీసులు ఆగస్టు ౨౪వ తేదీనాటికి అరెస్టుచేసినారు. వారలు నాజీపత్రికలను అమ్ముచున్నారని ఆరోపణచేయబడినది.

ఇటలీ–బ్రిటనుల యుద్ధము

ఆగస్టు ౧౭ వ తేది బ్రిటిషువారు నౌకలనుండి [illegible] కోటలపై దెబ్బలు వేసినతర్వాత, ఇటలీసేనలు ఆకోటలపై ప్రవేశించినవి. ఇదితప్ప ఆఫ్రికాలో బ్రిటను, ఇటలీల యుద్ధమునుగురించిన విశేషాలులేవు. ఒకరిప్రదేశాలపై ఒకరివిమానాలు దాడిచేయుచు సైనిక ప్రాముఖ్యస్థలాలపై బాంబులువేయుచునేయున్నవి. బాంబులు వేయుటవల్ల ఇటలీవారికంటె బ్రిటిషువారి శత్రువులకు ఎక్కువనష్టమును కలిగించుచున్నట్లు బ్రిటిషువారు చెప్పుచున్నారు. ఆగస్టు ౨౩ వ తేది లిబియాలో బాంబాపై బ్రిటిషువిమానాలదాడిచే ఇటలీవారి రెండుసబ్మెరైనులును, ఒక డిస్ట్రాయరును మునిగినవి, ఇటలీవారి సోమాలిలాండుపైకూడ బ్రిటిషువిమానాలు బాంబులను వేసినవి. ఆ[illegible] డియూపై ఆగస్టు ౨౩ వ తేది యాల్టాపై ఆగస్టు ౨౪ వ తేది ఇటలీవారి విమానాలు బాంబులు వేసినవి.

డాక్టర్ సీ.ఆర్. రెడ్డిగారి షష్టిపూర్తి

జ్ఞాపక చిహ్న స్థాపన ప్రయత్నములు

డాక్టర్ సీ-ఆర్-రెడ్డిగారు భారతదేశమందు విద్యావిషయమున చేసిన సేవాత్యాగము అద్వితీయమని అందరును వేనోళ్ల మెచ్చుకొనుచున్నారు. వారికి ౬౦ ఏండ్లునిండినవి. ఈసందర్భములో వారిజ్ఞాపకార్థము వారి శిలావిగ్రహమొకటి ఆంధ్రవిశ్వవిద్యాపీఠములో స్థాపించుటకును తెలుగులోను ఇంగ్లీషులోను రెండు జ్ఞాపక సంపుటములు [Commemoration Volumes] ముద్రించుటకును నిశ్చయింపబడినది. అందుకై భారతదేశమందలి ప్రసిద్ధివహించిన మహాపురుషులొక సంఘముగా సర్పడి చందాలు ప్రోగుచేయుచున్నారు. ఈ సంఘములోని ముఖ్యులు బొబ్బిలిరాజాగారు అధ్యక్షులు, జయపురం మహారాజాగారు ఉపాధ్యక్షులు. ఇతరులలో సర్ సీ-పీ-రామస్వామి, సర్-కే-వీ-రెడ్డి, సర్ షణ్ముఖం సర్ యస్-రాధాకృష్ణన్ సర్ వెంకటసుబ్బారావు రాజాబహద్దరు వెంకటరామారెడ్డిగారలుముఖ్యులు,

షష్టిపూర్తిజ్ఞాపకార్థము చందాలిచ్చినవారిలో ముఖ్యులు.

బొబ్బిలిరాజాగారు	౧౧౦౦ రూ
జయపూరు మహారాజాగారు	౨౦౦౦ ,,
సర్ సి-పి-రామస్వామి	ౕ౦౦
పిఠాపురం యువరాజాగారు	[illegible]
సర్ పి-సుబ్బారాయుడు	[illegible]
రామలింగంగారు	[illegible]

మొత్తం ౭౭౨౫ వసూలయినవి

ఆంధ్రనాటక కళాపరిషత్తు మద్రాసు.

కార్యనిర్వాహక సంఘ సమావేశము

౧౯౪౦-వ సంవత్సరం ఆగస్టు నెల ౨౪-వ తేది మంగళవారం [illegible] మద్రాసు [illegible] కార్యనిర్వాహక సంఘ [illegible]

ఆ సేకి కవిగాయకులు [illegible]

[illegible]

దేశరక్షణ నియమాల క్రింద చర్యలు

కలకత్తా, ఆగస్టు ౨౭

బెంగాలులో ప్రాంతీయ అఖిలభారత ట్రేడు యూనియను కాంగ్రెసు అధ్యక్షుడైనట్టి శ్రీ శివనాథ బానర్జీగారు ఆగస్టు ౨౬వతేది అరెస్టు చేయబడిరి. శ్రీ శివనాథ బానర్జీగారు ౬ రోజులవరకు బహిరంగసభలందు పన్యసించుటగాని, ఊరేగింపులందు పాల్గొనుటగాని చేయరాదని వారికి శనివారమునాడు కమిషనరు నోటీసు అందజేయబడెను.

ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ బంకిం ముఖర్జీ, కార్పొరేషను పనివారల యూనియను అధ్యక్షులు, శ్రీ సుధీంద్ర పాల్ గార్లు కలకత్తా స్పెషలు పోలీసులచే అరెస్టు చేయబడిరి. వారియొక్క నివాసములను సోదాచేయగా ఆక్షేపణీయమైన వాఙ్మయము కొంతదొరికినదని తెలియవచ్చినది.

ఈ నాయకులు ౭ రోజులవరకు సభలందుపన్యసించుటగాని సభలలోను, ఊరేగింపులలోను మరేవిధముగనైనను పాల్గొనుటగాని చేయరాదని ఆదివారమునాడు పోలీసుకమిషనరు నోటీసు వారికి అందజేయబడెను.

పంజాబులో సోషలిస్టు హర్నాం సింగ్ రాహుగారు మే ౯ వ తేదిని గుజరన్వాలాలో నొక బహిరంగసభయందు ఆక్షేపణీయమైనపన్యాసమొకటి చదివిన నేరమునకై ఆగస్టు ౨౬వ తేది ప్రయము న గుజరన్వాలాలో అరెస్టు చేయబడిరి.

మే ౧వ తేదీని ఒసగిన ఉపన్యాసమునకై రెండు సెక్షనుల క్రిందట అరెస్టుచేయబడి, అఖిల భారత కాంగ్రెసు పరిషత్తుసభ్యుడు శ్రీ వి. డి. చిటలేగారికి ఆగస్టు ౨౬వ తేది నగర మేజిస్ట్రేటు ఒకసంవత్సరము కఠినశిక్షయును, రూ ౫౦౦ జరిమానాయును, దానిని చెల్లించనియెడల మరి ౬ నెలల కఠినశిక్షయును విధించెను.

బెంగాలులో మునిసబ్ డివిజను ఇనాయత్ నగరులో ప్రవాసమునకుంచబడిన ఫార్వర్డు బ్లాకు పూర్వం కార్యదర్శి శ్రీ ధీరేంద్ర చంద్రరాయిగారు ప్రవాసషరతులను అతిక్రమించినందుకు ఆగస్టు ౨౬వతేది అరెస్టుకాబడెను.

బీహారు రాష్ట్రీయ ఫార్వర్డు బ్లాకు వాలంటీరు రామలక్ష్మణసింగు కొన్ని కరపత్రములు పంచినందుకు ఆగస్టు ౨౭ రాత్రి పాట్నా జంక్షను రైలు స్టేషనులో అరెస్టుచేయబడెను.

ఢిల్లీలో కాంగ్రెసు వర్కరు డా॥ సీతారామ భారతిగారికి అడిషనలు జిల్లా మేజిస్ట్రేటు ఇ. యస్. లాయిగారు ఒకసంవత్సరపు కఠిన శిక్ష, రు ౫౦ జుర్మానా విధించిరి. అతనిని బి. తరగతిలో నుంచుటకు సిఫార్సు చేయబడెను.

[illegible] పారిశ్రామిక వాణిజ్యశాఖల మంత్రి డా॥ [illegible] మాంగ్ గారిపై కేసు విచారణ సెప్టెంబరు ౨వతేదీవరకు వాయిదా వేయబడెను. డా॥ మాంగ్ గారు అనారోగ్యముగానుండినట్లు సందేహముకలిగి ఆసుపత్రిలో చేర్చబడియున్నారని వారి న్యాయవాది తెలుపుకొనెను.

కలకత్తాలో మెహతర్ల సమ్మె

కలకత్తా, ఆగస్టు ౨౮

కలకత్తా కార్పొరేషనువారిచే [illegible] డినది నియమించబడుచున్న మెహతర్లు ౧౯౪౦ మార్చిలో సమ్మెకట్టిరి. ఆయనతరువాత వారియిబ్బందులనుగురించి విచారణ చేయుటకు కార్పొరేషనువారొక సంఘమును నియమించిరి. వారు విచారణచేసి నివేదికనుపంపిరి. ఆసమ్మె జరిగినప్పుడు మెహతరులు కోరికోరికలన్నిటిలోను ధరలు పెరుగుటవల్ల మనిషికి నెలసరికి ఏమాత్రము [illegible] రావలెను లేదాయను [illegible] ర్యం వున్న రేటుల ప్రకారము ఆహారపదార్థాలను అమ్మవలెను [illegible]

ఉప పెద్దలునుంచియు [illegible] వేతనములు [illegible] మాత్రమే [illegible] ముగా యిచ్చుటకలెదని నివేదికలో వున్నది. ఈసంఘసభ్యులు ౫ మందిలోను నలుగురు మరిఒకనివేదికను వ్రాసిరి

నేను కలకత్తాలో చాలచోటులలో మెహతరులు సమ్మెకట్టిరి. [illegible] ప్రజారోగ్యశాఖ [illegible] కలకత్తా ప్రాంతాలలో యూరోపియను మొదలగు సివిలు గార్డులను పనిచేయుచున్నారు. [illegible] పరకమిటీ కాపలికాయుచుండిరి.

[illegible] సమ్మెకట్టినవారి [illegible] గాను [illegible] లోను [illegible] వీధులలో దీపాలను వెలిగించిరి.

ఇందుగా వ్రాతమూలకముగా నోటీసు యివ్వకయే మెహతరులు నేటిపొద్దున సమ్మెకట్టినందునవారికలకత్తా పురపాలకసంఘము ... పుట్టించెను. వారు ఎల్లుండి ఆగష్టు ౨౯వ తేదీ ప్రొద్దున ౫ గంటలకు పనిలో చేరకపోతే వారిని కార్పొరేషను పనిలోనుండి తీసివేసెదమని యీనాడు కార్పొరేషను చీఫు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ఒకనోటీసును ప్రకటించెను

నేటి మధ్యాహ్నము వర్క్‌షాపులలోను పాటుపడుచున్న దీపాలశాఖలను పనిచేస్తున్న వారుకూడా సమ్మెకట్టిరి. ఇప్పుడు సమ్మెకట్టిన వారందరు వీధుల వెంట ఊరేగింపులను జరిపిరి కార్పొరేషనువారి క్రింద ౧౨౦౦ మంది మెహతర్లు, మరి ౫౦౦ మంది యితర కార్మికులును గలరు.

అరెస్టు

ఆగస్టు ౨౯వ తేదినాటికి కలకత్తా నగర పాలక సంఘపు మెహతరులసమ్మె యూడవ రోజు ఆరోజు ౫౧మంది సమ్మెకట్టినవారిని శాసనవిరుద్ధ సమాజముగాచేరి భక్తివిశ్వాసములతో పనిచేయుచున్నవారలను బెదిరించుచున్నారను కారణముచే అరెస్టు చేయబడినారు ఈరోజు ఉదయము ౫ గం లవేళ సమ్మెకట్టినవారలు ప్రధాన కార్యనిర్వాహణాధికారి ఆజ్ఞప్రకారము నగరపాలకసంఘ కార్యస్థానముకు వచ్చి వెళ్లిపోయిరి వీధులూడ్చుపనిని భక్తివిశ్వాసములతో పనిచేయువారల సహాయ్యముతో జరుపుచున్నారు ఈరోజు సమ్మెకట్టిన[illegible] ప్రవేశ ౩౦ మంది వీనిలోచేర్చుట్లు నగరపాలక సంఘా[illegible]

ఉస్మానియా ప్రాత విద్యార్థి సభ

హైదరాబాదు(దక్కన్) మెహరు ౨౪

ఇది శుక్రవారమునాడు హైద్రాబాదునగరములో ప్రొద్దున జస్టిస్ మహల్ హాలులో సయ్యదు మహమ్మదు అహమద్ గారి అధ్యక్షతలో జరిగెను. అధ్యక్షులు తమ ఉపన్యాసములో ఉస్మానియా ప్రాతవిద్యార్థిసంఘము ౧౭ ఏండ్లక్రిందట స్థాపింపబడెననియు, ఉస్మానియా విద్యాపీఠము స్థాపించిన తర్వాత పేదవారిలో ముస్లిం విద్యాపేరుగా వచ్చుకొనవచ్చు విద్యార్థులక్రమ తగ్గిపోయెననియు కుసిరాన్ని గురించి మనలో కొందరు హేళనచేసెరనియు ఇప్పుడు వారేమిఅనగల రోయమో అనియు ఉపన్యసించిరి

ఈ పదమొక్క ప్రారంభోత్సవము మెహిదీయార్జంగ్ బహద్దరుగారు చేయుచుండిరి కాని వారికి ప్రభుత్వకార్యమొకటి చాలా అవసరమైనదిరావుటచేతనందున రాజాలనరసింహరూపణవేడిరి గతసరవుజరిగిన ఉస్మానియావిద్యార్థుల అల్లరులసంబంధములో ఉస్మానియా విద్యార్థులకు చాలా అవమర్యాద జరిగెనని సభలో తీర్మానించేసి అందరునుమనిగా దండ రెండునిముషములకాలము ధ్యానముద్రలో నుండిపోయిరి. గాఢమగు ప్రభుభక్తిని ప్రకటించుచు అందరునుమండి గౌరవపురస్సరముగ తీర్మానమును అంగీకరించిరి.

నోబిల్ బహుమానము

హైద్రాబాదు(దక్కన్) మెహరు ౨౪

డాక్టరు రజీ యుద్దీన్- సిద్దీఖీ-ఉస్మానియా కాలేజి గణిత [illegible] ప్రొ సెసరు గారికి ఫిజిక్సులో నోబిల్ బహుమానము ఇచ్చుటకు నిర్ణయమైనది.

ధికారులు చెప్పుచున్నారు. పాకీపనిచేయుటకై బయటినుండి కొందరు రప్పించబడినారు.

ఆగస్టు ౨౭వతేది ౨౦ మంది ౨౮వతేదిని ౩౧ మంది కలిసి మొత్తము ౫౧ మంది అరెస్టుచేయబడిరి.

కాంగ్రెసు-హిందూ మహాసభ

ఏది నిజమైన జాతీయ సంస్థ—

(మం॥ వెంకటసుబ్బారావుగారు, బి.ఏ.)

ఒకసంస్థ నిజముగా జాతీయ సంస్థ లేక సాంప్రదాయిక సంస్థ అని ఆలోచించక పూర్వము జాతీయత అనగా ఏమి సాంప్రదాయికత అనగా ఏమి అను విషయము నిర్ణయించవలెను జాతీయత (Nationalism) సాంప్రదాయికత Communalism, యీ రెండును కూడ సర్వమానవ సోదరత్వముతో (Internationalism) పోల్చిన సంకుచితభావములే. దేశభక్తి విస్తృత స్వార్థపరత్వము (Patriotism is exended selfishness), Patriotism is reflex egosim) అని హేవలక్ ఎల్లిస్ హెర్బర్టుస్పెన్సర్ అనలేదా? అందుచేత జాతీయతకూడ సాంప్రదాయకవర్గమునకే చెందును.

కాంగ్రెసులో అన్ని మతములవారు ఉన్నందున అది జాతీయసంస్థ అనియు, హిందూ మహాసభలో హిందూ ఇతరులకు ప్రవేశార్హత లేనందున దీనిని సాంప్రదాయక సంస్థ అనుటయు కూడ పొరపాటే. కాంగ్రెసులో యూరోపియనులు, ఆంగ్లోఇండియనులు, ఎవరైనా ఉన్నారా? కాంగ్రెసు మంత్రివర్గమువారు బొంబాయిరాష్ట్రములో అధికారము స్వీకరించి మద్యపాన నిషేధ చట్టమును ప్రవేశపెట్టినతరువాత పార్శీలలో, నూటికి నూరుపాళ్ళుకూడ కాంగ్రెసునకు విముఖత ప్రదర్శించలేదా? కాంగ్రెసులో మహమ్మదీయుల సంఖ్య తృణీకరింపదగినంత స్వల్పము కాదా? శాసనసభలలో ఉన్న వందలకొలది మహమ్మదీయ స్థానములలో కాంగ్రెసువారు ఎన్ని గెలిచిరి? యూరోపియనులు, ఏంగ్లోఇండియనులు, పార్శీలు, ఇంతేల (క్రైస్తవులు) మహమ్మదీయులు— లేనిదైన కాంగ్రెసు కేవలము హిందూసంస్థ కాదా? కాంగ్రెసు మహమ్మదీయుల ప్రతినిధిసంస్థ కూడ అయిన అది ముస్లింలీగుతో రాజీచేసుకొనుటలో అర్థమేమి! అందుచేత కాంగ్రెసు, హిందూ మహాసభ రెండునుకూడ ఒకే వర్గమునకు చెందును. "జాతీయ" అను పదము తనపేరుకుముందు తగిలించుకున్నంతమాత్రమున అది జాతీయ సంస్థ కానేరదు. అట్లే హిందూ అను పేరు పెట్టుకున్నంత మాత్రమున అది జాతీయసంస్థ కానేరదు అట్లే హిందూ అను పేరు పెట్టుకున్నంత మాత్రమున హిందూమహాసభ సాంప్రదాయక సంస్థ కానేరదు.

హిందూ మహాసభ యొక్క నియమములను పరిశీలించి ప్రస్తుతము కాంగ్రెసుయొక్క వైఖరితో పోల్చిన ఏది నిజముగా జాతీయసంస్థయో ఏది నిజముగా సాంప్రదాయకసంస్థయో స్పష్టముగా తెలియును. హిందూ మహాసభయొక్క ముఖ్య నియమములను యీ దిగువ ఉదహరించుచున్నాను.

౧) హిందూదేశములోని ప్రతిమానవునకును, మత, పక్ష, లింగభేదము లేకుండా ఒకే ఓటు (One man one vote)

౨) సమిష్టి నియోజకవర్గములు Joint electorates)

3) ఏమతస్థులయిన ప్రత్యేక నియోజకవర్గములు కోరిన వారిమతస్థుల సంఖ్యాబలమును అనుసరించియే వారికి ప్రాతినిధ్యము ఇవ్వబడును (Proportionate Representation)

4) బలవత్తరమయిన ప్రాతినిధ్యము (Weightages) ఉండకూడదు అట్లుఉండినచో ఆ రాష్ట్రములలో ఏమతస్థులు తక్కువగా ఉందురో వారికి ఇవ్వవలెను. అనగా మహమ్మదీయులకు వారు అల్పసంఖ్యాకులుగా ఉన్న రాష్ట్రములలో వారికి ఇచ్చినరీతిగ హిందువులకుకూడ వారు అల్పసంఖ్యాకులుగా ఉన్న బెంగాల్, పంజాబ్, సింధు, సరిహద్దు రాష్ట్రములలో బలవత్తర ప్రాతినిధ్యము ఇవ్వబడవలెను

౫) అన్ని మతములవారి మత, సంస్కృతి, భాష మున్నగునవి రక్షింపబడవలెను.

౬) హిందూస్థానమును విభజించుటకు వీలులేదు.

ఉద్యోగముల నియామకములలో మతములతో ఎట్టి సంబంధము లేక విద్యార్హతలబట్టియే నిర్ణయించవలెను. దీనికి ఎవరైన కులతత్వవాదులు అభ్యంతరము పెట్టిన మతముల సంఖ్యా బలమును అనుసరించి ఉద్యోగములను ఇయ్యవలెను.

ఈపై తెలుపబడిన నియమముల బట్టిచూచిన హిందూమహాసభ సంపూర్ణమయిన జాతీయభావములనే వెల్లడించుసంస్థ అని తెలియుటలేదా? కాంగ్రెసువారు జాతీయతను విస్మరించుచు హిందువుల పట్ల ఎట్టి అన్యాయము చేసి మహమ్మదీయుల పట్ల ఎట్టిపక్షపాతము చూపుతున్నారో గమనింపుడు మహమ్మదీయుల ప్రత్యేకమై నూటికి పదునొకటిమాత్రమే ఉన్న మహమ్మదీయులకు సంయుక్తరాష్ట్రములలో నూటికి రెండంతులు ఉద్యోగములు కాంగ్రెసు మంత్రివర్గమువారు ప్రసాదించుట మతపక్షపాతము కాదా? ఇట్టిపక్షపాతము జాతీయతకు విరుద్ధము కాదా?

సాంఘిక పరిష్కారము (communal award) జాతీయ భావములకు విరుద్ధమనియు (anti-nation) ప్రజాస్వపరిపాలనకు విరుద్ధమనియు [anti-lemoratic] అనిచెప్పెడి కాంగ్రెసు, అట్టి అక్రమపరిష్కారమును నిర్మూలనము చేయుటకు ప్రయత్నింపక దానిపట్ల తటస్థభావము వహించుట జాతీయతయొక్క లక్షణమా? ... పరిష్కారమును ... జాతీయ సంస్థ [League of Nations] ... అల్పసంఖ్యాకుల పరిష్కారమును (minorities settlement) ... జాతీయతకు విరుద్ధమేమియును? కాంగ్రెసువారు సాంఘిక పరిష్కారము పట్ల ... భావము ... విముఖతభావము వెల్లడించుచుండ ... సముద్రప్రయాణములోవున్న డాక్టర్-అన్సారీగారు సాంఘిక పరిష్కారముగూర్చి తటస్థవిధానమును మార్చినతో కాంగ్రెసులోనుండి విరమించుకొందునని పంపినతంతివార్తవలన భయకంపితులై కాంగ్రెసువారు వారిజాతీయతకు స్వస్తిచెప్పి తటస్థభావమునే (neither accepting nor rejecting) పట్టుకుప్రాకులాడి జాతీయతకు ముప్పు తెచ్చిరి.

హిందూమహాసభ-హిందూ ముస్లిం సఖ్యత

హిందూమహాసభ హిందూ ముస్లింసఖ్యతకు విరుద్ధమనికొందరు కాంగ్రెసువాదులు దుష్ప్రచారము చేయుచున్నారు ఒక్కటిమాత్రము నిజము—హిందూ మహమ్మదీయ సఖ్యత లేనిదే మ ... సుల్తానులు ... కలిసినందువలననే ... స్వరాజ్యము సిద్ధించుననుట పొరపాటు. ౧౮౫౭ సంవత్సరములో సిపాయి తిరుగుబాటు సందర్భమున హిందువులు ముస్లిములు కలిసిరి, కాని స్వరాజ్యము లభింపలేదు ౧౯౨౦-౨౧ లో ఖిలాఫత్ ఉద్యమసంగర్షములో హిందువులు, ముస్లిములు కలిసిరి, కాని స్వతంత్రులు కాలేదు దీనిబట్టి హిందూమహాసభకు హిందూ మహమ్మదీయ సఖ్యత అవసరము లేదని కాని అసలు హిందూ మహమ్మదీయ వైషమ్యములను ప్రోత్సహించునని గాని అనుకొనుట పొరపాటు ౨౫ కోట్ల హిందువులలో ఐకమత్యము ఏర్పడిన కేవలము హిందువులవలన స్వరాజ్యము సిద్ధించునని హిందూ మహాసభయొక్క దృఢవిశ్వాసము ౧౦ కోట్ల జర్మనులు, ఇంకిలఅంతకన్న తక్కువగా ఉన్న జపానువారు ప్రపంచమును ఊపివేయుచుండగా ౨౫ కోట్ల హిందువులు మహమ్మదీయుల సహాయము లేకున్న స్వరాజ్యము పొందజాలరా?

తురకలు సహాయము చేసినవారి సహాయముతో, వారు సహాయము చేయకుండిన వారిసహాయము లేకయే, వారు ప్రతిఘటించిన వారినికూడ ఎదుర్కొని హిందువులు మాత్రము స్వరాజ్యసిద్ధికై ప్రయత్నింతురని మాత్రము హిందూమహాసభ ప్రతిజ్ఞ చేయుచున్నది. (with you, if you come, without you, if you do not come, in spite of you, if you oppose-we shall march towards freedom).

హిందూమహాసభకు శీర్షికతో 'హిందూ' అనుశబ్దము జాతీయతకు విరుద్ధమయిన, జాతీయ మహమ్మదీయులను నప్పుడు (Nationalist Muslims) మాత్రము "జాతీయత-తురకలు" అనుటది మాత్రము పరస్పరవిరుద్ధము కాదా? మౌలానా అజాద్ మున్నగు కాంగ్రెసు నాయకులు Muslim Nationalist అయినప్పుడు కాంగ్రెసులో ఉన్న హిందువులు Hindu Congressmen (హిందూ కాంగ్రెసువాదులు) అని ఎందుకుఅనకూడదు? కాంగ్రెసులోవున్న మహమ్మదీయులకు జాతీయతతోపాటు మతాభిమానమున్నప్పుడు కాంగ్రెసులోఉన్న హిందువులకు కూడ జాతీయతతోపాటు హిందూఅభిమానమున్న యెడల తప్పేమి?

హిందూమహాసభ హిందువులకు జాతీయ దృష్టితో రావలసినదానికంటె ఒకవస్తువునైనను ఎక్కువయినకోరుటలేదు—అందుచేత ఇదిజాతీయ సంస్థయే! కాంగ్రెసు మహమ్మదీయుల పట్లపక్షపాతము చూపుచున్నది అందుచేతఅది కపటజాతీయసంస్థయే!

కాంగ్రెసువారు మహమ్మదీయులకట్ల మాపెడి పక్షపాతమునకు మొదటిఫలితము విముక్తిదినము (Deliverance day), రెండవది పాకిస్థాన్ (Pakisthan).

వింతశిశువు

సికింద్రాబాదు అగస్టు ౨౯.

కే-౨-౩౫ - వైద్యశాల (సికింద్రాబాదు) లో ఓ బ్రాహ్మణస్త్రీకి ... ఆడపిల్లలు పుట్టిరి. అందులో ఒకపిల్లవానికి రెండుతలలుండెను ఆశిశువు పుట్టిన ౨౦ నిమిషాలలో చనిపోయెను. రెండవది ఆపిల్ల జీవించియున్నది. చనిపోయినపిల్లవానిని 'సాలార్‌జంగు' మ్యూజియం వారు కొనిరి ఈచిత్రము చూచుటకు జనులు వచ్చుచున్నారు.

సంవత్సరము చందా
ఒ౯ ... రూపాయలు
అరునూపాయలు
... రూపాయలు
బ్రిటిషిండియాలో
సంవత్సరం చందా
౫-౮-౦ కల్దారు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches the masses In the Dominions

Best Medium for Advertisement

Volume 15 Hyderabad-Dn. Monday 2 September 1940 Number 35

జపానుకు చైనా హెచ్చరిక

ఇండోచైనాపై దాడిని ప్రతిఘటించుటకు చైనా సంసిద్ధము

జపాను ఇండోచైనాపై దాడిచేసి దానిని ఆక్రమించుకొనుటకు చూచుచున్న సంగతి ఇదివరలో తెలిసినదే. ఆగస్టు ౨౮ వ తేదినాడు జపాను ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యాలయపు ముఖ్యాధికారి యొకడు ఇండోచైనా విషయములో జపానువారికిని ఇండోచైనా అధికారులకును (ఫ్రెంచివారికిని) సంభాషణలు సరసముగా సాగుచున్నవని చెప్పినాడు కాని ఇండోచైనా జపానుతో లీకలను తీర్చక ప్రతిఘటించుటకు సిద్ధముగా నున్నట్లు సూచనలు కనబడుచునేయున్నవి ఇపుడు చైనాప్రభుత్వమువారు గావించిన ప్రకటన గమనించదగియున్నది. ఇండోచైనాలో జపాను సేనలను దింపియు, ఇతరవిధములైన సైనికచర్యల నవలంభించియు జపానువారు చైనారాజ్యముపై దాడిజరుప జూచుచున్నట్లు చైనాప్రభుత్వమువారికి తెలియుచున్నది కావున, ఇండోచైనాలో జపానుసేనలు దిగినచో చైనాప్రభుత్వమువారు కేవలమాత్మరక్షణార్థమై తమసేనలను కూడ ఇండోచైనాలోకి పంపించగలరని ఆప్రకటనలోనున్నది. ఈలోగా హాంగ్‌కాంగ్-ఇండోచైనా అమధ్య ఓడల రాకపోకలు ఆపబడినవి. ఇండోచైనాకు పోవుచున్న రెండు బ్రిటిషుఓడలు తిరిగి రప్పించబడినవి.

జపాను నూతనవిధానము

ప్రిన్సుకోనోయి గారి ప్రధానత్వమున జపాను ప్రభుత్వమువారు సంకల్పించిన నూతనజాతీయ వ్యవస్థ ఎట్లుండవలెనో నిర్ణయించుటకై ఏర్పాటు చేయబడిన ఉపసంఘముప్రారంభోత్సవము జపాను ప్రధాననగరమగు టోకియోలో జరుపుచు ప్రిన్సుకోనోయిగారు ఇట్టినూతనవ్యవస్థ జపాను జాతీయ జీవనము యొక్క అన్నిశాఖలయందును చేయబడుననియు. ఈవ్యవస్థ ఒక్కటే రాజకీయపక్షము నాధారముగ నుంచుకొనుట జపాను సంప్రదాయమునకు విరుద్ధమనియు. జపానులో అన్నిపట్టణముల ప్రజలు ఒక్కకట్టులోనుండి తమప్రభువును బలపరచుటెట్లు సాధ్యమగునో తెలుసుకొనుమగ ప్రస్తుతము తలపెట్టిన వ్యవస్థ నిర్మితమగుననియు చెప్పిరి.

విదేశాలలో జపాను రాయబారుల రప్పించుట

విదేశాలనుండి రంపుండిన జపాను రాయబారులను జపానుప్రభుత్వమువారు పిల్పించుచున్నారని ఇదివరలో వినియుంటిమి. దానికారణ మేమిఅనుదానివిషయములో అనేకులు అనేకవిధాల వ్యాఖ్యానములను గావించినారుకాని, లండను నగరమందు జపానురాయబారిగనున్నవారు ఆగస్టు ౨౮ వ తేదినాడు ఇట్లురప్పించుట జపాను విదేశాంగవిధానమును పూర్తిగా మార్చుటకొంతమాత్రము కాదని సూచించిరి. బ్రిటిషుజపాను మైత్రిపోషణకై తానుచేయుచున్నకృషికి ప్రిన్సుకోనోయిగారి ప్రభుత్వము అన్నివిధముల అనుకూలముగనేయున్నదనిరి.

జపాను-ఈస్టిండీస్ దీవులు

జపానుకును డచ్చివారి ఈస్టిండీస్ దీవులకును రాయబారములు జరుగుచున్నవి. ఇపుడు ఆరాయబారములను వేగముగా సాగింపజేయుటకును ఆదీవుల రాజకీయస్థితిని ఇంతవరకున్నట్లే యుంచు విషయమై ఏర్పాటును జరుపుకొనుటకును, ఇతరవిధములైన వ్యవహారవిషయములను మాట్లాడుటకును జపాను వాణిజ్యశాఖామంత్రి కొబయాషిగారు ప్రత్యేకరాయబారిగా ఆదీవులకు పోవుటకు జపానుమంత్రివర్గమువారి ఆమోదించినారు.

బొంబాయినుండిపోవు జపానునౌక

"పూశిమిమారు" అను జపానునౌక ఇండియాకుచెందిన బొంబాయిరేవునుండి యూరపునకుపోవు విషయములో బ్రిటిషుప్రభుత్వమువారు సముద్రముపై ఓడలసంచారముమీద పెట్టిన నిర్బంధముల చిక్కులచే కొంతఆలస్యముజరిగెను తుదకు ఆగస్టు౨౮వ తేది మధ్యాహ్నము అది బయలుదేరగలిగెను బొంబాయిలో జపాను కన్సల్‌గానున్నవారు ఇకముందు ఇట్టిఆలస్యము జరుగకుండచేయవలసినదని ఇండియా ప్రభుత్వము వారిని కోరినారు.

ఇండోచైనా సరిహద్దుపొడవున చైనాసేనలు సన్నాహములు చేయుచున్నవి దక్షిణచైనాసముద్రములో జపాను యుద్ధనౌకల సంచలనము ఎక్కువగానున్నది. ఫ్రాన్సులో పెటెయిన్ ప్రభుత్వమువారు జపానుకోరికలను తీర్చుటకు సిద్ధపడుచున్నారు. దక్షిణచైనాలో జపాను సైనికుల సంచారముచేయుచున్నారు

కవిసమ్మేళనము

హైద్రాబాదు(దక్కన్) మెహరు ౨౫

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయము (సుల్తానుబజారు, హైదరాబాదు దక్కను)వారి కోత్సవము సెప్టెంబరు చివరవారములో జరుగనున్నది ఆసందర్భమున "కవిసమ్మేళనము" జరుప నిశ్చయింపబడినది. ఆంధ్రకవులు తమతమకృతులను దయచేసి, సెప్టెంబరు ౨౫ తేదిలోపుగా గౌరవకార్యదర్శికి పంపప్రార్థితులు.

రావాడ సత్యనారాయణ
గౌరవ కార్యదర్శి

యుద్ధసహాయనిధి

హైదరాబాదు-దక్కన్ మెహరు ౨౫

హైద్రాబాదు యుద్ధసహాయ నిధినుండి సిగాల్ గారి (ఫ్రెంచిసేనలకు) ౧౫౦౦౦ రూ., మాల్టాసహాయానికి ౧౫౦౦౦ రూ. లున్నూ పంపబడినవి.

> గురువారమునాడు వినాయకచవుతిక్ గాను పత్రికాలయమునకు సెలవు. అందుచేత గురువారముపత్రిక వెలువడదు. గో.సం.

కాంగ్రెసువాలంటీర్ల కవాతుపై నిషేధము

కాన్పూరుజిల్లా మేజిస్ట్రేటునోటీసు

కాన్పూరు ఆగస్టు ౨౮

కాన్పూరులో కాంగ్రెసువాలంటీర్ల కవాతుజరుపకూడదని నగరకాంగ్రెసు కమిటీకి హెచ్చరిక చేస్తూ కాన్పూరుజిల్లా మేజిస్ట్రేటు పంపినలేఖపై కాంగ్రెసుకమిటీ ఏమిచర్యతీసుకోవాలో నిశ్చయించడానికి సోమరాత్రి సమావేశమై ఒకతీర్మానంచేసింది.

వాలంటీరుదళాలపై ఇండియాప్రభుత్వ నిషేధాజ్ఞను అమలుజరుపడానికి మేజిస్ట్రేటు దేశరక్షణనియమాలక్రింద కాంగ్రెసువాలంటీర్లపై చర్యతీసుకోవలసివస్తుందని లేఖలో తెలియజేసెను. నగరకాంగ్రెసుకమిటీ యీవిషయంలో ఉన్నతకాంగ్రెసుఅధికారవర్గంనుండి ఉత్తరువువస్తేనేతప్ప తనకార్యక్రమాన్ని మార్చుకోజాలదు కాబట్టి తనమామూలుకార్యక్రమాన్ని సాగించటానికే నిశ్చయించుకున్నదనీ ఒకతీర్మానముచేసినది. ఈవిధంగా జిల్లా మేజిస్ట్రేటుకు తెలియపరచడానికీ కమిటీఅధ్యక్షునికిఅధికారమిచ్చినది.

తర్వాత నగరకాంగ్రెసు వాలంటీర్ల కెప్టను అరెస్టుచేయబడినారు.

మైసూరుప్రభువు సింహాసన మెక్కుట

ఘ-వ-మైసూరుమహారాజాఒడయర్ గారు ఆగస్టు ౨౮ వతేది సింహాసనమెక్కినసందర్భమున "అంబా నివాస్" భవనములో దర్బారుజరిపిరి. మైసూరు రెసిడెంటు గోర్డుగారు శ్రీవారు మైసూరుసింహాసనమునకు వారసుగావచ్చిన అధికారియని సార్వభౌముడు గుర్తించినట్లు ప్రకటించిరి.

సనాతనుల మోసము

సిద్దిపేట

నిన్న ఆదివారం వారముచివర శ్రావణమంగళవారమగుటచే ముత్తైదువులకు పసుపుకుంకుమలను, మిషచే బ్ర-శ్రీ-బీబిపేట విశ్వనాథశాస్త్రి తూర్పుమెట్టయశాస్త్రి, మలుగు క్రిష్టయ్యశ్రేష్టి గారల ప్రోత్సాహమున బ్ర-శ్రీ-ముత్యంపేట శ్రీదారేశ్వర లింగయారాధ్యులగారిముమునందు, నిరక్షరకుక్షులగు ముత్యంపేట శ్యామలాంబ కూరాకోటమ్మ, కౌసనగొట్టు శ్యామమ్మ గారలు ఆహ్వానసంఘసభ్యులై తమబోటి విద్యాగంధమెఱుగని యుప్పరవైశ్యయువతుల నెల్లర నాహ్వానించి పసుపుకుంకుమలనిడి వారల ప్రేలిముద్రలగైకొనిరి. కారణమెవ్వరికిని తెలుపరైరి.

ఆ స్త్రీజనసమాహానసే బ్ర-శ్రీ-బీబిపేటవిశ్వనాథశాస్త్రి, తూర్పుమెట్టయ్యశాస్త్రి గారలుండి ప్రేలిముద్రలనిడ నిరాకరించుయువతులను ప్రోత్సాహపరచుచుండెడివారు, ఈవిషయం తెల్లవారిన నే ఊరంతయు మఱుమలాడెను అందు కొందరుయువకులు మాభార్యలచే ప్రేలిముద్రల నేలగైకొంటిరని, చెడబడతిట్టులతో తూర్పుమెట్టయ్యశాస్త్రిగారిని మందలించిరి, కాని ఈసంఘసభ్యులింతట ఈతిట్లతోనే విరమించుకొందురో లేదో తెలియదు.

ఎందులకీయసత్యము

బ్ర-శ్రీ-తూర్పుమెట్టయ్యగారు నాఎదుటనే వందసంతకములకు రు ౦-౨-౦ యిచ్చెదమని యు ఈడబ్బు మాసంఘమునుండియే యిచ్చుచుంటిమనియు ఈడబ్బులు సంతకములకై గొనువారి భర్త్యకర్చులకనిచెప్పి యుండి, వృథాగా నితరులపై నిందారోపణగావించుట వెఱ్ఱితనముగాక మరేమి?

ఇట్లు
డాక్టర్ యం-బి- కృష్ణారావు

గ్రామారోగ్య వృద్ధి

హైదరాబాదు-దక్కన్ మెహరు ౨౫

ప్రభుత్వప్రకటన శాఖవారిట్లు తెలుపుచున్నారు

వైద్యశాఖవారు గ్రామపునర్నిర్మాణకార్యక్రమమేర్పాటైన గ్రామాలలో ఆరోగ్యవిషయములలో తోడ్పడుచున్నారు,

ప్రారంభములో పరీక్షార్థముగా నాలుగుజిల్లాలలో మూడేండ్లపాటు సుమారు ౩౦ గ్రామాలలో ఈపనిప్రారంభింతురు

వీరికార్యక్రమమేమనగా ౧) ప్రతియింటి సర్వే, (౨) మురికికాలువలు, పెంటలు, పాయఖానాలునిర్మించుట.

(౩) నీరు చెడిపోకుండా కాపాడుట

(౪) ౧కేషముగా వ్యాపించియున్న జాడ్యపరిశోధన (౫) పిల్లకాయలలో ఆరోగ్యప్రచారము [౬] టీకాలువేయుట [౭] తెలివిగలపల్లెటూరివారికి ప్రాథమిక చికిత్సల నేర్పుట

నాలుగు కేంద్రాలలో ప్రతి కేంద్రముపై యీపనికిగాను ఏటేట ౫౦౦౦ రూపాయాలకు మించినవ్యయముకాగలదని అంచనావేసినారు

దేశాయిగారి ఉపవాస వ్రతము

హైదరాబాదు(దక్కన్) మెహరు ౨౫

ఉస్మానియా విద్యార్థియగు దేశాయిగారు వందేమాతరం సమస్యపై ఉపవాసదీక్ష ౧ సెప్టెంబరునాటినుండి ప్రారంభించువారై యుండిరి, కాని ఇంతలోనే ఉస్మానియా విద్యార్థుల అల్లరులుజరిగెను. వాతావరణము సరియైనదికాదనియు మరికొంతకాలము ఆగవలెననియు పలువురు దేశాయిగారిని నిర్బంధించిరి. అందుకువారు తుదకంగీకరించినారు. తాత్కాలికంగా ఉపవాసవ్రతాన్ని ఆపినావని వారు ప్రకటించుచున్నారు.

వృక్షవృద్ధి దినము

హైదరాబాదు(దక్కన్), మెహరు ౨౫

ఘ.ఘ.నె. నిజాం గారిజన్మదినమునాడు రాష్ట్రమంతటను వృక్షముల మొలకలనాటుట ఏర్పాటు చేయబడినది. అదిశుభదినము! అందుచే అందరకును ఆనందించదగినది. అడవులవలని లాభాలను జనులెరుగరు, వృక్షములవృద్ధిచేసే నిమిత్తము అటవీశాఖవారు ఏటేటచెట్లునాటుటను ఆచారముగా నేర్పాటుచేసినారు. అధికారులును అనధికారులును ఇందు పాల్గొందురు. అడవిలోగాని లేక తముండ్లవద్దగాని కొత్త మొలకలను గాని బీజాలను గాని ఆనాడు నాటవలెను.

ఈసంవత్సరము వరంగల్‌లో క్రాస్టర్ గారు ఈపనినిచేసినారు. చెట్లవలన ఆర్థికలాభమున్ను ఆరోగ్యాభివృద్ధిన్నికలుగును. నూటికి ౧౫నుండి ౨౫ పాళ్ళభూభాగము అడవిలో నుండవలెను. కానిఈరాష్ట్రములో నూటికిఁబా ... లే అడవిచే నిండియున్నది.

కడపటి వార్తలు

రామగోపాల్ మిల్లు సమ్మె

హైదరాబాదు(దక్కన్) మెహరు ౨౫

౨౮ ఆగస్టునాడు సికింద్రాబాదు రాంగోపాల్ బట్టలమిల్లులో సమ్మె ప్రారంభమైనది ౨౦ దినాలనుండి యీ సమ్మెకు కారణం రగులుతూ వచ్చినది, నూటికింపాళ్ళకూలీలను తీయుమాటచుట ప్రథమకారణమనియందురు. తర్వాతఫతే మహమ్మదుఅనువతనిని కారణంచూపించకుండా ౨౮ ఆగస్టునాడు తీసివేయగా ఇదిఅన్యాయమని కూలీలుఅందరును సమ్మెకట్టినారు ఫతేఉల్లాఖాన్ గారు వారిని శాంతిపరిచి ఒకవారంరోజులు సమ్మెఆపుమనికోరనని తెలియుచున్నది- ఆదివారమునాటివరకు మిల్లుమూసివేయబడి యుండెను-

విద్యార్థుల అల్లరి

హైదరాబాదు మెహరు ౨౫

ఉస్మానియావిద్యార్థుల అల్లరులసందర్భములలో తప్పెవరిదో ఎంతవరకో నిర్ణయించుటకై ప్రభుత్వమువారు ఈక్రిందివారిని కమిషన్‌గా ఏర్పాటుచేసినారు

౧ సర్ టాస్కరుగారు ౨ నవాబ్ మెహదీయార్ జంగు బహద్దరుగారు ౩ సయ్యద్‌అబులశీజామంత్రిగారు.

1940 సెప్టెంబరులో జాతరలు -- ఉరుసులు

యీక్రింది జాతరలు ఉరుసులకు సౌకర్యార్థము రైలు మరియుబస్సు సౌకర్యములధికములు చేయబడును:

పర్లి వైద్యనాథ్‌లో
గురులింగస్వామి జాతర
11 సెప్టెంబరు 1940

నిజామాబాదులో
12 నుండి 16 సెప్టెంబరువరకు
జండాజాతర

గుల్‌బర్గాలో
16 సెప్టెంబరు
హాజరత్ సయ్యద్ రుక్నుద్దీన్ దౌలా ఉరుసు

హైదరాబాదులో పహాడిషరీఫ్ నందు
23 సెప్టెంబరు నాటిరాత్రి
హాజరత్ బాబా షరఫుద్దీన్ ఉరుసు

ఉత్సవములకు సంబంధించిన స్టేషనులలో ఫలహారము సౌకర్యమేర్పాటు చేయబడును-

యితరములగు.

చీఫ్ కమర్షియల్ మేనేజరు,
ఘ. వ. నిజాంస్టేటు రైల్వే
సికింద్రాబాదు.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn. Editor- S. Prathapa Reddy B. A. B. L.